



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
పేజీలు 8
మంగళవారం | 10 ఫిబ్రవరి 2026

# అభివృద్ధిలో నగరం పరుగులు

**-అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో కడప ఎమ్మెల్యే బిజీ బిజీ**



**కడప రూరల్ మేజర్ న్యూస్:** ప్రజలు ఎన్నో ఏళ్లుగా అసౌకర్యంగా మారిన రోడ్లకు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మోక్షం కల్పించారు. బైపాస్ నుండి బండి కనుమ దిగువకు పూర్తిగా రోడ్డు గుంతల మయంగా మారి, వర్షాలు కురిస్తే, వాహనదారులకు ఇబ్బందులు తప్పేది కాదు. ఈ రోడ్డుకు ఎమ్మెల్యే చోరవతో సీసీ రోడ్డు పనులు చక చక కొనసాగుతున్నాయి. కడప నియోజకవర్గంలో ఇప్పటికే పలుచోట్ల సీసీ రోడ్ల ఏర్పాటు పనులకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. నగర అభివృద్ధిలో భాగంగా సోమవారం విశ్వ ప్రకృతి నగర్లో రూ, 17.50 లక్షల అంచనా వ్యయంతో పూర్తిచేసిన సిసి రోడ్డును ఎమ్మెల్యే మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. 17 డివిజన్, ఎలక్ట్రిక్ కాలనీ, సాగర్ కాలనీలో, 50 డివిజన్ పాలెంపల్లి, బచ్చుంపల్లి ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి

మిగతా 2లో

# హత్యరాల దర్శనం మహాపుణ్యం



**-ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు**

**-మహా శివరాత్రి హత్యరాల బ్రహ్మోత్సవాల గోడ పత్రాలను విడుదల చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

## ప్రతి భక్తునికి స్వామి కటాక్షం అదృష్టం

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** హత్యరాల పుణ్యక్షేత్ర దర్శనం మహా భాగ్యమని, ఈ క్షేత్రంలో స్వామివారి దర్శనం ప్రతి భక్తునికి అదృష్టంగా మారుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశించారు. రాజంపేట మండలం హత్యరాల దేవస్థానం నందు బ్రహ్మోత్సవాల వార్షిక వాల్ పోస్టర్లను అధికారులు మరియు ఆలయ చైర్మన్ తో కలిసి చమర్తి జగన్ మోహన్‌రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా చమర్తి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని,దేవస్థానం ఆలయ ప్రాంగణంతో పాటు, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు,నిరంతర విద్యుత్ సరఫరా,ఆలయానికి విద్యుత్ దీపాల అలంకరణ,చలువ పందిర్లు తదితర అంశాలపై పలు సలహాలు సూచనలు చేశారు. చరిత్రలో హత్యరాల పుణ్యక్షేత్రా నికి ఎంతో విశిష్టత

మిగతా 2లో




# కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి

**పీలేరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల కావస్తోంది. రాను రాను ఆ ప్రభుత్వంపై ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నది. గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారానికి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన చేసిన అరాచక పనులకు ఓటర్లు గద్దె దింపారు. కూటమి ప్రభుత్వాన్ని అందలం ఎక్కించారు. జగన్మోహన్ రెడ్డి ఒంటరి పోరులో గెలవలేమని భావించిన టిడిపి జనసేన బిజెపి జతకట్టి ఎన్నికల రంగంలో దిగారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే నినాదంతో ఆరు గ్యారెంటీలను ఓటర్ల ముందు పెట్టి ప్రచారం సాగించారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల తో ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక



సహాయం ప్రతి ఇంటికి ఉచితం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అంటూ ప్రచారం చేశారు. అఖండ మెజారిటీతో గెలిచారు. కూటమికి 175 సీట్లకు గాను, వైసీపీకి 11 మాత్రమే వచ్చాయి. 25 ఎంపీ స్థానాలుగాను వైసీపీకు 4 సీట్లకే పరిమితమయ్యారు. ఇందులో టిడిపి కు 135, జనసేనకు 21, బిజెపికి 8 శాసనసభ స్థానాలు రాగా టిడిపికి 16, జనసేనకు 2, బిజెపికి 3 ఎంపి స్థానాలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి పనులు జరుగుతాయని ఆశించారు. ఇచ్చిన మాట మేరకు ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను ఒక సంవత్సరం తరువాత నెరవేర్చారు. నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదు వీరందరికీ మొండి చేయి చూపించారు. ప్రతి ఇంటిమంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చలేదు. మైనారిటీల కోసం ఇస్లామిక్ బ్యాంకు డ్వాక్రా సంఘాల తరహాలో ముస్లిం సంఘాల తో నిర్వహించి సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ప్రకటించారు. వక్ఫ్ బోర్డ్ భూముల పరిరక్షణకు వాక్ఫ్ బోరు జ్యుడీషియల్ అధికారాలను కల్పిస్తామని తెలిపారు. కానీ వాటిని అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన కొత్త పెన్షన్లు, కొత్త ఇంటి నివాస స్థలాలు

మిగతా 2లో

# క్రైస్తవ పాస్టర్లకు సహాయం చేయుటకు ప్రభుత్వం సిద్ధం

**-క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఈటే స్వామిదాసు..**

**కడప మేజర్ న్యూస్:** కడప జిల్లా ఇండిపెండెంట్ క్రైస్తవ పాస్టర్స్ ఆధ్వర్యంలో నగరం ఎన్జీవో కాలనీ ఐక్య ఆరాధన ప్రార్థన మందిరం నందు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చదిపి రాళ్ల రమేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటి స్వామి దాసు మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్లకు గౌరవేతనం విషయంలో మొదటి విడత 35000 రెండవ విడత 60 వేల రూపాయలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రైస్తవ పాస్టర్లకి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందన్నారు. అమీర్ బాబు మాట్లాడుతూ కడపలో క్రిస్టియన్ భవనం కొరకు నావంతుగా కృషి చేస్తానని అన్నారు పాస్టర్లకు ప్రభుత్వం ద్వారా మంచి పథకాలు అందుతున్నాయి అన్నారు క్రిస్మస్ పండుగకు ఎంతో సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు పాస్టర్లు ధన్యవాదాలు

మిగతా 2లో



## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆదేశించారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్న ఏఈ

**- విద్యుత్ శాఖ ఏ.ఈ ముజిమిల్**

**- బి.కొత్తకోట పట్టణంలోని పలువురు ప్రజలు అభినందించారు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు తగుచర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ ఏఈ ముజిమిల్ సోమవారం పట్టణంలో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు 33కె బ్రేకర్లు ఏర్పాటు చేశారు,ట్రిప్ చేసుకునే సమస్యలు పరిష్కరించేందుకు బ్రేకర్లు ఏర్పాటు వల్ల గతంలో బురకాయలకోట సబ్ స్టేషనుకు ఫోన్ చేసి ఎల్.సి తీసుకోవాల్సిన అవసరం వస్తూ ఉండేది. ఇప్పుడు 33కె బ్రేకర్ల ఏర్పాటు వల్ల ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసిన చోట నుంచి ఎల్.సి ఆఫ్ తీసుకునేందుకు కృషి చేశారు. అలాగే వినాయక చవితికి పట్టణంలో విద్యుత్ తీగలు రోడ్డు ఇరువైపులా లేకుండా ఒకవైపు నుంచి ఇప్పుడున్న 80 మీటర్స్ ఫోల్ కాకుండా 90 మీటర్స్ ఫోల్ ఏర్పాటు చేశారు వినాయక చవితి విగ్రహాలకు ఇకనుంచి విద్యుత్ శాఖ నుంచి బి.కొత్తకోట పట్టణంలో సమస్య లేకుండా తగుచర్యలు తీసుకొని సమస్య పరిష్కరించిన ఏ.ఈకి బి.కొత్తకోట పట్టణం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ లైన్మెన్ లక్ష్మీనారాయణ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు శివరాత్రి వేడుకలు



**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, ఓం శాంతి భవన లో ముందస్తు శివరాత్రి వేడుకలను చేపట్టారు. సోమవారం ఓం శాంతి నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్యల ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. దీంట్లో భాగం 90వ త్రిమూర్తి శివ జయంతిని చేశారు. పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, ఓం శాంతి నిర్వాహకులు దీపాలను వెలిగించారు. అనంతరం శివరాత్రి విశిష్టతను తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వేంపల్లె - చాగలమర్రి రహదారి విస్తరణకు మోక్షం ఎప్పుడో!

**- కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి**

**వేంపల్లె మేజర్ న్యూస్:** వేంపల్లె – చాగలమర్రి రహదారి విస్తరణకు మోక్షం ఎప్పుడు అని ఏపిసిసి నేత డా.తులసిరెడ్డి ప్రశ్నించారు. ఆ రహదారి విస్తరణ పనులు మంజూరై రెండేళ్లైనా పనులు ప్రారంభం కాలేదన్నారు. దీనికి కారణం భూసేకరణ కార్యక్రమం పూర్తి కాలేదని, జిల్లా అధికార యంత్రాంగం, ప్రత్యేకించి జాయింట్ కలెక్టర్ శ్రద్ధ తీసుకుని వీలైనంత తొందరగా భూసేకరణ పూర్తి చేసి, రహదారి విస్తరణ పనులు ప్రారంభించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేషు, నాగరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ పాస్టర్లకు సహాయం చేయుటకు ప్రభుత్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)** తెలుపుటలో ఎంతో అభినందనీయమన్నారు. చదిపి రాళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషమన్నారు క్రైస్తవ పాస్టర్లకి రాబోయే రోజుల్లో ఇంకా మంచి మేలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు మీరందరూ ప్రార్థించమని కోరారు. పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ మాట్లాడుతూ యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ క్రైస్తవ పాస్టర్లకు గౌరవేతనం విషయంలో కంటిన్యూగా కొనసాగిస్తామని తెలిపారని వారు చెప్పిన మాట ప్రకారం పెండింగ్ లేకుండా గౌరవ వేతనం అందించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు అన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే మూడో విడత గౌరవ వేతనం పొందుటకు అర్హత కలిగిన వారికి సహాయం అందించాలని హానోరియం కోసం కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే 5000 నుండి 10000 రూపాయల వరకు పెంచాలని కోరారు. అలాగే కడపలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కొరకు స్థల సేకరణ మరియు.నిర్మాణమునకు ఆర్థిక నిధులు సాయం అందించాలని పాస్టర్ల తరుపున విన్నవిస్తున్నామన్నారు. గౌరవేతనం అందించుటలో కృషిచేసిన మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఫరూక్ కి, క్రిస్టియన్ మైనార్టీ విభాగం నాయకులు కొడాలి విజయ్ కి, మైనార్టీ ఎండి శేఖర్ కి మైనార్టీ అధికారులకు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వారి కొరకు ప్రత్యేక ప్రార్ధనలు జరిపించారు అంతేకాకుండా రాష్ట్రంలో పాస్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యల గురించి, ఈటే సామదాసు దృష్టికి పాస్టర్లు విన్నవించారు రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లపై అనేక పర్యాయములు దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని తెలిపారు. ఈ మీటింగ్ కు విచ్చేసిన పాస్టర్లు చక్కటి పాటలు పాడి ప్రార్థనలు జరిగించారు. బద్వేల్ ప్రాంతపు దైవజనులు డేగల సామేలు వాక్య సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నగర ఆర్గనైజేషన్ సెక్రెటరీ బోనం శైలాస్, నాయకులు జయకుమార్, మైనార్టీ నాయకులు నాసిర్ ఖాన్, పాస్టర్లు బోనం ప్రభుదాసు, శామ్యూల్,మార్కు, విజయ శేఖర్, వందనం జాషువా, అనిల్, విజయ్ కుమార్, ఏసోబు, వందనం, రవికుమార్, జ్ఞానానందం సిస్టర్ ఎఫ్సీబా, జాన్ పాల్ రవిచంద్ర, ఎదిద్య, ప్రశాంత్, ఏసుదాసు, జకరయ్య, వినయ్, చంద్ర, ఎలిషా, ఆండ్రోస్, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి

**(మొదటి పేజీ తరువాయి)** ఇంతవరకు ఇవ్వలేదు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా వికలాంగ పెన్షన్లు మంజూరు చేసిందని వాటిని రీసర్వే చేయించారు. సదరం పథకం కింద వికలాంగులకు ప్రతి జిల్లాకు 250 యూనిట్లు మాత్రమే కేటాయించారు.

అది సంవత్సరాలకు మునుపు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనార్టీలకు రంజాన్ తోఫా, హిందువులకు సంక్రాంతి కానుక, గా ఆరు రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు ప్రస్తుతం బియ్యం చెక్కెర జొన్నలు రాగులకే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన పండగలకు మాత్రం ఎలాంటి సరుకులను సరఫరా చేయడం లేదు. గత పాలనలో కట్టిన రైతు భరోసా భవనాలు, గ్రామ సచివాలయ భవనాలకు గుత్తేదారులకు బిల్లులో చెల్లించినందున కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతున్నది.



## హత్యారాల దర్శనం మహా పుణ్యం

**(మొదటి పేజీ తరువాయి)**ఉందని, లక్షలాదిమంది ప్రజలు శివరాత్రి సందర్భంగా శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తారని, ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో అన్ని శివ క్షేత్రాలకు మించి హత్యరాళ్లలో ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు దర్శనాల విషయాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, అటు రవాణా, ఇటు వసతి, భద్రత అన్ని విషయాలలోనూ ప్రత్యేక శ్రద్ధలు తీసుకుంటున్నామని, అధికారులు, ఆలయ నిర్వహకులు, ప్రజలు, నాయకులు అందరూ కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ చైర్మన్,తెలుగుదేశం పార్టీముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అభివృద్ధిలో నగరం పరుగులు

**(మొదటి పేజీ తరువాయి)**తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. స్థానిక ప్రజల గుణపాలను గుర్తించి రోడ్ల పనులు చేపట్టామని, రోడ్లను అత్యంత నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఎన్నికల్లో ఎక్కడ ఎక్కడ ప్రజలకు సమస్యలు ఉన్నాయో ప్రత్యక్షంగా గుర్తించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం బాధ్యతగా సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. నగరాన్ని సమస్యలు లేని నగరంగా తీపిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## పాస్‌పోర్ట్ పోయినది

తుంగ నాగజ్యోతి D/O.తుంగ కోటేశ్వర, D.NO. 51/141-15-2-A, మదనపల్లి రోడ్డు దగ్గర, కొత్తపేట, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా, A.P. తుంగ నాగజ్యోతి అనే పేరు గల పాస్ పోర్ట్ NO: T3500604 రాయచోటి బస్టాండ్‌లో ఉండగా పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ కింది నెంబర్‌కు 9948428818 తెలియజేయగలరని కోరుచున్నాను.



## ఊరి బడిని కాపాడుకుందాం బడి మనదే - బాధ్యత మనదే .....యుటిఎఫ్

**కేవిపల్లి మేజర్ న్యూస్:** యుటిఎఫ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుదాం ఊరి బడులని కాపాడుదాం, బడి మనదే – బాధ్యత మనదే అనే నినాదంతోచేపట్టిన కార్యక్రమాన్ని తల్లి తండ్రులు వద్దకు తీసుకుపోవాలని సోమవారం కె.వి.పల్లి మండల విద్యాశాఖ అధికారులు పి.రెడ్డి బాష,సుబ్రహ్మణ్యం రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఈ విషయాన్ని తల్లి తండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే బడి ఈడు పిల్లల అందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులుఎక్కువ శ్షతం ఉత్తీర్ణత, ఎక్కువ శ్షతం మార్కులు సాధించే విధంగా మంచి కార్యక్రమం యుటిఎఫ్ సంఘం చేపట్టడం అభినందనియం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు రమణారెడ్డి,అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఉదయకిరణ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య ఉపాధ్యాయులు ప్రభాకర్, నవీన్, వెంకటరమణ,మోవాన్ ,ప్రభాకర్, ఆంజనేయులు తదితరులు ఫాల్గొన్నారు.

## సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆత్మహత్య

### - ఆర్థిక ఇబ్బందులే కారణమా..?



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఉరివేసుకుని సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బి.కొత్తకోటలో చోటుచేసుకుంది.పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో తన ఇంటిలో ఇవాళ ఉదయం 10 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకున్న తాకాటంవారిపల్లి 1వ సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ ముంబై సుబ్రహ్మణ్యం (38)గా గుర్తించారు.సుబ్రహ్మణ్యంది రామసముద్రం మండలం,దాసర్లపల్లి కాగా ఉద్యోగరీత్యా బి.కొత్తకోటలో స్థిరపడ్డారు.సోమవారం ఉదయం సుమారు 9.30 గంటల నుండి 10.00 గంటల మధ్య బి.కొత్తకోట టౌన్ బైపాస్ రోడ్డు నందు బాడుగ ఇంటిలో నివాసం ఉన్న సుబ్రహ్మణ్యం సీలింగ్ ఫ్యానుకి ఉరివేసుకుని చనిపోవడం జరిగింది.రామసముద్రం నుంచి ఇటీవల బదిలీల్లో భాగంగా సుబ్రహ్మణ్యం బి.కొత్తకోట మండలానికి వచ్చాడు.మృతుడి భార్య సౌమ్య బి.కొత్తకోట మండలం సమీపంలోని కర్ణాటక సరిహద్దులోని నాగిరెడ్డిపల్లి చెందిన యువతి కాగా మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.ఘటనా స్థలానికి చేరుకొని బి.కొత్తకోట ఏఎస్ఐ భాస్కర్ నాయక్ ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు.మృతుడు సుబ్రహ్మణ్యంకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని తెలిసింది.

## ఆల్ ఇండియా డాక్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో కడప రిమ్స్ వైద్యుల విజయం

**కడప రిమ్స్ మేజర్ న్యూస్:**ఆల్ ఇండియా డాక్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్–2026 పోటీలు ఫిబ్రవరి 07, 08 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్యులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.ఈ పోటీలలో డబుల్స్ విభాగంలో కడప రిమ్స్‌కు చెందిన డా. వి. ప్రత్యాప్ రెడ్డి (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈ ఎన్ టి మరియు డా. ఏ. వెంకట మనోజ్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్, పాథాలజీ విభాగం) అద్భుత ప్రతిభ కనబరిచి విజేతల ట్రోఫీని కైవసం చేసుకున్నారు. వారి క్రీడా నైపుణ్యం అందరినీ ఆకట్టుకుంది. విజేతలను కడప రిమ్స్ ప్రిన్సిపల్ డా. టి. జమున, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. సి. సునిల్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అకాడెమిక్ బి. నాగ శ్రీలత అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్యుల రోజువారీ ఒత్తిడితో కూడిన జీవితంలో క్రీడలు, వ్యాయామాలు ఎంతో అవసరమని, శారీరక-- మానసిక ఆరోగ్యానికి అవి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. వైద్య సేవలతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని వారు తెలిపారు.



## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ పాక సురేష్



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి సోమవారం 46వ డివిజన్ లోని దర్గామిట్ట ప్రాంతంలోని జాఫర్ ఖాన్ మసీదు వద్ద ఎంపీ ల్యాండ్స్ నిధులలో 2 లక్షల రూపాయలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ పాక సురేష్ మాట్లాడుతూ 46 వ డివిజన్ అక్కాయ పల్లె పంచాయతీ ఉన్నపటి నుంచి శాస్త్రి నగర్, అక్కాయ్య పల్లె ప్రాంతాలు విస్తరించాయని అన్నారు.ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగమల్లారెడ్డి చొరవతో గత పది సంవత్సరాల నుండి డివిజన్లో అనేక సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే జనరల్ ఫండ్స్ లో సీసీ రోడ్, డ్రైనేజ్ ల కొరకు 25 నుంచి 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలోనే పెండింగ్ ఉన్న పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక నాయకులు కాంట్రాక్ట్ పనుల బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు ఆపేశామని మేయర్ దృష్టికి తీసుకురాగా ఇంజనీరింగ్ అధికారులు ఏ ఈ నిరూప తో కాంట్రాక్టర్ బిల్లులు క్లియర్ చేపించి పనులను ప్రారంభించే విధంగా చేయాలని ఆదేశించారు. శానిటేషన్ అధ్వానంగా ఉండడం గమనించి వెంటనే తొలగించాలని సెక్రటరీని చేయించాలని మేయర్ ఆదేశించారు. డివిజన్ లో మూడు క్లాప్ ఆటోలకు 6 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేయడం వలన డివిజన్ లోని రోడ్లు డ్రైనేజ్ లు శుభ్రం చేయడానికి ఇబ్బంది కలుగుతుందని మూడు ఆటోలను రెండు ఆటోలకు కుదించి డివిజన్ శానిటేషన్ పనులు క్లీన్ గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంహెచ్ఓ రమేష్ కు తెలిపారు.ఖాళీ జాగలలో డ్రైనేజ్ వాటర్ చేరడం వలన చెట్లు పెరిగి పోయి విష పురుగులుతిరుగుతున్నాయని ఖాళీ జాగా యజమానులకు నోటీసులు జారీ చేసి క్లీన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మేయర్ పాక సురేష్ తెలిపారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు రంజన్ రెడ్డి, బాలస్వామి రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి , సచివాలయ సెక్రెటరీ లు అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విదేశీ భాషలపై పట్టు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

### - మిట్స్ వర్శిటీ విద్యార్థులకు అవగాహన వర్క్ షాప్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎం.బి.ఏ విభాగం వారు కెరీర్ డెవలప్మెంట్ అకాడమిక్ ఎక్సలెన్స్‌పై అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ పూర్వవిద్యార్థి జె.మనీషా,డైరెక్టర్ ట్రూ బిగిన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందడానికి విపరీతంగా పోటీ ఉన్న తరుణంలో విద్యార్థులు ఫారిన్ లాంగ్వేజస్ నేర్చుకోవడం,ఎస్.ఏ.పి.ట్యాలీ,పవర్ బిఐ,ఎనాలిటిక్స్, వంటి కోర్సులు నేర్చుకోవాలని తెలిపారు.అదేవిదంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే తీసుకోవలిసిన అనుమతులు, జాగ్రత్తలు గురించి ఆమె వివరించారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న నగదు సహకారం,మార్కెటింగ్ మెలుకువలు,నాణ్యమైన వస్తువును తయారు చేసిన తరువాత మార్కెటింగ్ ఎలా చేయాలి వంటి అంశాలను వివరించారు.తమ సంస్థ అయిన ట్రూ బిగిన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా యూనివర్సిటీలోని 20 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు విభాగాధిపతి,డీన్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి 85వ జనరల్ సర్జరీ విజ్ఞాన సదస్సులో రిమ్స్ పీజీలకు ప్రతిభా పురస్కారాలు

**కడప రిమ్స్ మేజర్ న్యూస్:** జాతీయ స్థాయి 85వ జనరల్ సర్జరీ విజ్ఞాన సదస్సు 2025 డిసెంబర్ 17, 18, 19 తేదీలలో కలకత్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో కడప వైద్య కళాశాల (రిమ్స్) జనరల్ సర్జరీ పీజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పోస్టర్ విభాగంలో విశిష్ట స్థానాలు సాధించారు. పోస్టర్ ప్రదర్శన విభాగంలో డాక్టర్ వంశీ కళ్యాణ్ మొదటి స్థానం పొందగా, డాక్టర్ సత్యబ్రత్ పాణిగ్రహి మరియు డాక్టర్ ఉపేంద్ర రెడ్డి సంయుక్తంగా రెండవ స్థానం సాధించారు. డాక్టర్ వైష్ణవి మూడవ స్థానం పొందారు.ఈ సందర్భంగా విజేతలను కడప వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. జమున ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వినయ్‌తో పాటు విభాగ ఫ్యాకల్టీ సభ్యులందరినీ అభినందించారు.



## మసీద్ దొంగతనం కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

**తొండూరు మేజర్ న్యూస్:**తోండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నం. 152/2025 మల్లేలా మసీద్ దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు కోర్టు శిక్ష విధించింది.ఈ కేసులో నిందితులు షేక్ జిన్నాభిగారి హిదాయతుల్లా (A1), లిలిషేక్ గైబూసా వలి (ఏూ2)లిలిలపై భారతీయ న్యాయ సంహిత, 2023 లోని సెక్షన్లు 331(3), 305 కింద కేసు నమోదు చేయగా, విచారణ అనంతరం ఆ సెక్షన్లలో కోర్టు వారిని దోషులుగా నిర్ణయించారు. అయితే, సెక్షన్ 317(2) దీచీూ కింద నేరం రుజువైనట్లు తేలడంతో, పులివెందుల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్ర శేఖర్ రెడ్డి తీర్పు ఇవ్వడం జరిగినది, ఇద్దరు నిందితులకు ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఒక నెల సాధారణ కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది.ఈ కేసులో నిందితులు గతంలో అనుభవించిన నిర్బంధ కాలాన్ని శిక్ష కాలంలో మినహాయించాలని కూడా న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు ఎపిపి జి మధుసూదనాచారి,పులివెందుల రూరల్ సిఐ ఎన్వి రమణ,తొండూరు



# హామీలకే పరిమితమైన షాపింగ్ కాంప్లెక్స్

■ అద్దెల భారంతో వ్యాపారులు విలవిల ■ అవకాశం ఉన్న పట్టించుకోని అధికారులు ■శ్రద్ధ చూపని పాలకులు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంలా పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల అభివృద్ధికి నోచుకోవడం లేదన్న సంగతి అందరికీ తెలిసిందే. స్థానికనాలుగు రోడ్ల కూడలి ప్రాంతం వ్యాపారాలకు అడ్డాగానిలిచింది.ప్రజలుకూడా ఇక్కడి దుకాణాల్లోనే కొనుగోలు చేస్తుండటంతో వ్యాపార కేంద్రాలు పక్కకు వెళ్లలేకున్నాయి. దీంతో ప్రైవేట్ భవనాల యజమానులు అద్దెలను విపరీతంగా పెంచేస్తూ వ్యాపారాలను దోచుకుంటు న్నారని చెప్పవచ్చు. గరిష్టంగా నెలకు రూ.32 వేలు అద్దె, రూ.2 లక్షల వరకు అడ్వాన్స్ ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ స్థాయిలో బాడు గలు ఉండడంతో చాలామంది వ్యాపారాలు మాని బతుకు దెరువు లేక నానా అగచాట్లు పడుతున్నారు. ఎర్రగుంట్ల గ్రామ పంచాయతీ నగర పంచాయతీగా రూపాంతరం చెంది 13 సంవత్సరాలయింది. గ్రామ పంచా యతీగా ఉన్నప్పుడే నాలుగు రోడ్ల కూడలిలోని 606-బి సర్వే నెంబరు కుంట పోరంబోకు స్థలంలో



ఎల్ ఆకారంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని అప్పటి సర్పంచులు పేర్ల గోపీనాథ్ రెడ్డి, తుపాకుల చెన్నమ్మ, సానేపల్లె రవి ప్రసాద్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. కానీ ఆర్టీసీ సంస్థ అభ్యంతరాలు, నిధుల కొరత వంటి అంశాలు కాంప్లెక్స్ నిర్మాణం పనులకు అడ్డు గోడలుగా నిలిచాయి. తుదకు 2019 సార్వత్రిక ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మంత్రి హోదాలో 606-బి సర్వే నంబర్ లోని కుంట పోరంబోకు స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులకు భూమి పూజ కూడా చేశారు. కానీ నేటికీ సదరు పనులు ప్రారంభం కాక పోవడం గమనార్హం. అటు పిమ్మట పాలకులెవ్వరూ కాంప్లెక్స్ పై శ్రద్ధ చూపిన దాఖలాలు లేవు. దీంతో 606- ఏ సర్వే నంబరులో గల చిన్న కుంటలో వెలసిన అద్దే భవనాలే వ్యాపారులకు దిక్కుగా మారింది. ఈ భూమి కూడా ప్రభుత్వానిదే. అయితే గత మూడు దశాబ్దాలుగా చిన్న కుంట అనే పిలువబడే కుంట పోరంబోకు స్థలం అన్యాక్రాంతం అయ్యింది. ఇందులో గృహాలు నిర్మించుకున్న వారు వాటిని వ్యాపార కేంద్రాలుగా తీర్చిదిద్దుకున్నారు. వేలాది రూపాయలను అద్దె రూపంలో ఆర్జిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్‌గా భవాని ప్రసాద్ ఉన్న సమయంలో చిన్న కుంట స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కానీ రాజకీయ నేతల ఆగ్రహానికి గురైన భవాని ప్రసాద్ అర్ధాంతరంగా ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లాల్సి వచ్చింది. ఏది ఏమైనా కావలసినంత ప్రభుత్వ స్థలాలు ఉన్నా పురపాలిక పక్షాన వాణిజ్య సము దాయం గదుల నిర్మాణం పనులు ప్రారంభం కాక పోవడం శోచనీయం. వీటిని నిర్మాణానికి బ్యాంకుల నుండి రుణాలు పొందే అవకాశం కూడా ఉంది. లేనిదల్లా చిత్తశుద్ధి మాత్రమే అన్న అభిప్రాయం ఎర్రగుంట్ల పట్టణ వాసుల్లో బలంగా ఉంది.

# గుండాల కోన ఆలయాన్ని సందర్శించిన ఎస్సై వినోద్ కుమార్

శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో అధికారులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల పరిధి లోని గుండాల కోన, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు సోమవారం, చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, గుండాల కోన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో మూడు రోజులపాటు భక్తులు వాహనాలలో వస్తారు కనుక ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వాహనాలు నిలుపు ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఆలయం వద్దకు వెళ్లే క్యూ లైన్ నీటి గుండం వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఆ ప్రాంత వివరాలను కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకుందామని ఎలాంటి ఏర్పాట్లుచేయాలన్నదానిపైముందస్తుగా పరిశీలిస్తు న్నామని తెలియజేశారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. పెద్దూరు గ్రామం నుండి గుండాల కోన కు వెళ్లే దారిలో వాహనాలు వెళ్లేటప్పుడు స్పీడు తగ్గించాలని జాగ్రత్తగా వెళ్లడం సురక్షితమని సూచించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి జాగ్రత్తలు వహిస్తామన్నారు. గుండాలకోనఆలయంవద్ద వచ్చేపోయే దారి పొడ వునకాలినడకనవచ్చేవారుజాగ్రత్తలు వహించాల న్నారు. మీ మీ ఆభరణాలు పట్ల జాగ్రత్త వహించా లని కొత్త వ్యక్తులను అనుమానస్పద వ్యక్తులు వంటి వారుకంటపడితేమీకుఅందుబాటులోఉన్న పోలీసు లకు వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు. ఆయనతోపాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



# బీసి యువనేత ఆధ్వర్యంలో ముందస్తు జన్మదిన వేడుకలు

■ మహిళలు, చిన్నారుల మధ్య కేక్ కటింగ్ ■ పులివెందుల నియోజకవర్గం ప్రజల అభ్యున్నతే బిటెక్ రవి లక్ష్యం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ముందస్తు జన్మదిన వేడుకలను ఆ పార్టీ బీసీ విభాగం యువనేత దక్కారమేష్ ఘనంగా నిర్వహించారు.సోమవారంశ్రీరామనగర్ ప్రాంతంలో మహిళలు, చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పేదల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఏపి సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికి ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని తెలి పారు. ప్రజా నాయకుడైన బిటెక్ రవి జన్మదిన వేడు కలను ప్రజల మధ్య ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

# ఘనంగా మడికయ్యల శివాలయం కమిటీ ప్రమాణస్వీకారం

– చైర్మనుగా కొప్పల వెంకటరమణ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యోగభోగేశ్వర స్వామి (మడికయ్యల శివాలయం) ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా జరిగింది.ఆలయ కమిటీ చైర్మనుగా కొప్పల వెంకటరమణ,ప్రధాన అర్చకులు విశ్వేశ్వర శర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఆలయ కమిటీ సభ్యులుగా పసుపు లేటి వరప్రసాద్, బి.శివకుమార్, ఎం.నాగ రమ్య, భవాని,మల్లికా రాణి,లక్ష్మీ నరసింహ మూర్తి,సి .మల్లిక,ప్రకాష్ నాయుడు,టెంపుల్ ఈవో వెంకట రమణ సమక్షంలో డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి పటాన్ ఖాదర్ ఖాన్,బిజెపిసీనియర్‌నాయకులుచల్లపల్లి నరసిం హారెడ్డి,డాక్టర్ఎన్.సేతు,రాష్ట్రవిశ్వబ్రాహ్మణ కార్పొరే షన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోలపాలెం దేవేంద్ర,ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ కుమార్,టిడిపి పట్టణాధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,జనరల్ సెక్రటరీ రామాంజ నేయులు,రూరల్ పార్టీఅధ్యక్షులుదేవరింటిశ్రీనివాసులు,టిడిపి నాయ



కులు రాటకొండ మధు బాబు,నాగూర్ వలి,నంద కుమార్,గజ్జల సీతప్ప ,మహబూబ్ ఖాన్, సవరంవారిపల్లి ఈశ్వర్ నాయు డు,వెంకటేష్,బిజెపి నాయకులుఎల్లంపల్లిప్రశా ంత్,బర్నేపల్లి రవికు మార్, మఠం కిరణ్,జర్మనీ రాజు తదితరులు పాల్గొ న్నారు.వీరిసమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ కొప్పల వెంకటరమణ,డైరెక్టర్లుప్రమాణస్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా చైర్మన్,డైరెక్టర్లు తెలియజేశారు.

# ప్రపంచ వ్యాప్తంగా భగవద్గీత పరిచయం




**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** భగవద్గీతను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేసిన ప్రము ఖ గాయకుడు, భగవద్గీత ప్రవక్త లక్కవజ్జల వెంకట గంగాధర శాస్త్రి ను సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమం సందర్భంగా సోమవారం తుపాకుల రామాం జనేయ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్త్రీ సమాజ అభివృద్ధికి తనదైన విధంగా కృషి చేస్తూ, బాలికల హక్కులను పరిరక్షించడానికి పాటుపడే వ్యక్తులను గౌరవించే లక్ష్యంతో నిర్వహిస్తున్న సేవ్ గర్ల్ చైల్డ్ ప్రోగ్రామ్‌లో భాగంగా, ఈ సందర్భంగా గంగాధర శాస్త్రి కి స్వీయ చిత్రపటాన్ని బహుకరించారు. బాలికల సంక్షేమానికి సంబంధించి తమ కార్యక్రమాలకు ఆయన సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా తుపాకుల రామాంజనేయ రెడ్డి సేవ్ గర్ల్ చైల్డ్ ప్రాజెక్ట్ లక్ష్యాలు, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ ఉద్యమాన్ని మరింత మందికి చేరవేసి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం, చెన్నా మోహన్, ఆర్టిస్ట్ కుమారి కొడవలూరి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరస్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ ;** శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో సోమవారం, ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈసందర్భంగా స్వామి వారికి అభిషేకం నిత్య అర్చన కార్యక్ర మం చేపట్టారు. ప్రధాన అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ, మంత్రోత్స నులతో స్వామివారికి కంకర్యాలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

**తొండూరు మేజర్‌న్యూస్:** ప్రాథమికఆరోగ్య కేంద్రం తొండూరు యందు ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం డాక్టర్ ముంతాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సురక్ష అభియాన్ పథకాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ముంతాజ్ అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిదిలోని గర్భవతులకు గర్భస్తపరీక్షలు,రక్తపోటు, మధుమేహం, హీమోగ్లోబిన్ పరీక్షలునిర్వహించి స్రీల వ్యాధినిపుణుల సేవలు అవసరమైన వారిని ఉన్నత ఆసుపత్రులకు రెఫర్ చేశారు. అలాగే ఆరోగ్య విద్య ద్వారా గర్భవతులకు లభించు వైద్య సేవలు. ఆర్థిక ప్రయోజనాలు, మరియు వాహన సేవల గురించి , ప్రభుత్వఆసుపత్రిప్రసవాలప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. ఈకార్యక్రమం లో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, సమాజ ఆరోగ్య అధికారిని ప్రసన్న , స్టాఫ్ నర్స్ అనూష, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, ఫార్మసీ అధికారి మోహన్ మూర్తి, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రోన్ టెక్నాలజీతో స్వయం ఉపాధి అవకాశాలు అనేకం




■ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి ■ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ దేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రయోజనార్థం"డ్రోన్ టెక్నాలజీ" పై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది :గా విచ్చేసిన పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ వలన అనేక లాభాలున్నాయని, స్వయంఉపాధిఅవకాశాలుపొందవచ్చని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాల సృష్టికర్తలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎదగగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై హనుమంతును కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి శిక్షకులుగా ముంబైకి చెందిన ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనికి చెందిన రీజినల్ మేనేజర్ సురేష్ కుమార్, హశ్వంత్ రెడ్డి జూనియర్ మేనేజర్, శ్రీకాంత్ సీనియర్ ఆఫీసర్, డ్రోన్ ఫైలెట్ శ్రీ భార్గవ, బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ మణి పాల్గొని తొలిరోజు డ్రోన్ టెక్నాలజీబేసిక్స్,ప్రాముఖ్యత, భవిష్యత్ అవకాశాలు మొదలైనవివిద్యార్థులకువివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర మూర్తి, డాక్టర్ సులోచన ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీ విద్యార్థుల అద్వితీయ ప్రతిభ

– జాతీయస్థాయి సాంకేతిక సింపోజియంలో మొదటి బహుమతి




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఇంటర్ డిసిప్లినరీ విద్యార్థుల బృందం జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియంలో మొదటి బహుమతి సాధించి ప్రతిభ కనపరిచినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.కడప లోని అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంలో సస్టైనబుల్ సెరికల్చర్ దిగుబడి కోసం ఐఓటి – ఆధారిత పర్యావరణ పర్యవేక్షణ అనే అంశంపై ప్రదర్శించిన పరిశోధన పత్ర సమర్పణలో ఈ బహుమతి పొందినట్లు ఆయనఅన్నారు.షేక్‌మొహమ్మద్‌తహీర్ – మెకానికల్ ఇంజనీరింగ్,3వ సంవత్సరం,షేక్ చంద్ తౌసిఫ్– మెకానికల్ ఇంజనీరింగ్,2వ సంవత్సరం, ఎస్.అష్రఫ్–మెకానికల్ఇంజనీరింగ్,2వ సంవత్సరం,ఎస్.ఎండి జైద్ – మెకానికల్ ఇంజనీరింగ్,2వసంవత్సరం,జి.హేమంత్‌నాయుడు– మెకాని కల్ ఇంజనీరింగ్, 2వ సంవత్సరం,షేక్ ఇమ్రాన్ – కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ),4వ సంవత్సరం విద్యార్థులు మెకానికల్ విభాగంలోరిజ్వాన్,అసిస్టెంట్‌ప్రొఫెసర్ పర్య వేక్షణలో ఈ పరిశోధన పత్రము వివరించినట్లు ఆయన అన్నారు.గెలుపొందినవిద్యార్థులనుమిట్స్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి,ప్రోఛాన్సులర్‌ద్వారకా నాథ్,యూనివర్సిటీఉపకులపతిడాక్టర్‌సి.యువ రాజ్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామిపై వైఎస్ కుటుంబ సభ్యులకు పగ ఎందుకో..?

■ స్వామి ప్రసాదంలో కల్తీ జరిగిందనీ నిర్ధారణ జరిగింది ■ పులివెందులకు ఒక్క ఎకరా కు అదనంగా సాగు నీరు ఇచ్చారా ■ ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కుటుంబ సభ్యులు హిందూ సమాజ ద్రోహులని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్ కుటుంబ సభ్యులు వెంకటేశ్వర స్వామి ద్రోహులన్నారు. నాడు వైయస్ రాజశేఖర్‌రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడుకొండలు కాదని రెండు కొండలు అని గేజిటు ఇచ్చి నాడు హిందువుల వల్ల వ్యతిరేకత వస్తుందన్న ఉద్దేశంతో మళ్లీ వెనక్కి తగ్గారన్నారు. ఆయనతో ఆగకుండా ఆయన కుటుంబ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా వెంకటేశ్వర స్వామిపై అక్కసు వెలగకుతున్నార న్నారు 2019 నుంచి 2024 మధ్య వెంకటేశ్వర స్వామి లడ్డులో జంతు కొవ్వుతో లడ్డు కల్తీ జరిగిందని నిజ నిర్ధారణ జరిగినప్పటికీ జగన్ మోహన్ రెడ్డి దానిని కప్పిపుచ్చుకునేందుకు వైసిపి నాయకులతో సీఎం చంద్రబాబు నాయుడుపై మాటల దాడి చేయిస్తున్నారన్నారు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిబిఐ సిట్ లడ్డులో కల్తీ జరిగిందని నిజ నిర్ధారణ చేసినప్పటికీ వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి భక్తులకు కానీ హిందూ సమాజానికి కానీ క్షమాపణలు చెప్పాల్సింది పోయి ఇంకా దాటవేత సమాధానాలతో ఎదురు దాడి చేయిస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాక పులివెందుల ప్రాంతానికి కూడా గతంలోని సాగు నీ రే కాలువలలో ఆయన హయాంలో విడుదల చేశారు తప్ప ఒక ఎకరాకు కూడా అదనంగా సాగునీరు ఇప్పించలేని వీరు కూడా రాయలసీమ ప్రాంతం పై సాగునీటి సమస్యలను తీర్చామనడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ



– జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంసందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన పోస్టర్లను సోమవారం సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో కీలకమని,సురక్షిత బ్యాంకింగ్ విధానాలు,డిజిటల్‌లావాదేవీలు,పొదుపు అలవాట్లు ఆర్థిక మోసాల నుంచి రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంసందర్భంగాబ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ఆంజనేయులు,డిఆర్ఓ మధుసూదన్ రావు,సబ్ కలెక్టర్ కళ్యాణి,జిఎస్ డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థుల వీడ్కోలు

విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేసిన స్వచ్ఛంద సేవా సంస్థలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్;** రైల్వే కోడూరు నియోజక వర్గం చిట్వేలి, మండలంలో ఉండే కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నందు వీడ్కోలు సమావేశం వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ తులసి, ఉపాధ్యాయినీలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు జానీ, చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్, సాయి వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య నాయుడు, పాల్గొని జ్యోతి నీ వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ సుదియ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోల సమావేశం అంగరంగ వైభవంగా నిర్వహించారు బాలికల చేత నృత్య ప్రదర్శనలు కనులవిందుగా చేపట్టారు ఆడపిల్లల చదువుకై ప్రోత్సహిస్తూ అతిథులు బాలికలకు బహుమతులు బహుహరించడం జరిగింది ఇంత ఘనంగా జరగడానికి అందరి సహకారంతో జరిగిందని ప్రిన్సిపాల్ తులసి వెల్లడించారు.

# కాపు నేతను పరామర్శించిన గాలి కరుణాకర్ రెడ్డి



**బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు సెగినేని పోతులూరి అయ్యా తండ్రి గురవయ్య ఆదివారం మృతి చెందారు. ఆ కుటుంబానికి ఆప్తుడైన బళ్లారికి చెందిన మాజీ మంత్రి మాజీ ఎంపీ గాలి కరుణాకర్ రెడ్డి గురవయ్య మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబ సభ్యులను ఓదార్చారుతన ప్రగాఢసానుభూతినివ్యక్తంచేశారు ఆయనతోపాటు నాయకులు పోల్ రెడ్డి బిజెపి నాయకులు వెంకటసుబ్బయ్య కృష్ణ దివంగత మఠాధిపతి తమ్ముడు వీరభద్రస్వామి మైదుకూరు మున్సిపల్ చైర్మన్ ఆకుల కృష్ణ చెన్నుపల్లి సుబ్బారెడ్డి సుధాకర్ యాదవ్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

# భక్తులతో కిటికీటలాడిన మల్లయ్య కొండ..



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండకు సోమవారం భక్తులతో కిటికీటలాడింది. మహాశివరాత్రి పర్వదినం నాలుగు రోజులే ఉండడంతో మందస్తుగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించితీర్థప్రసాదాలుఅందజేశారు.అదేవిధంగా గౌరమ్మ గుడి, వీరన్నగెవి, భగీరథి, నిచ్చెనకొండ,ఫారెస్ట్ వ్యూ పాయింట్స్, వెలుగు మల్లమ్మ ఆలయం వద్దభక్తుల సందడి నెలకొంది. భక్తులకు ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టలు భోజన వసతి, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడిని కలిసిన పెనగలూరు మండల టీడీపీ అధ్యక్షుడు నారాయణరెడ్డి



**పెనగలూరు మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుహాసి ప్రసాద్ బాబుని మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయం నందు కలిసిన టిడిపి పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి ఈ సందర్భంగాపార్లమెంట్‌అధ్యక్షుడు మాట్లాడుతూకార్యకర్తలుఅందరూ కలిసి సమిష్టిగాకృషిచేసిపార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు పెనగలూరు మండల టిడిపి అధ్యక్షుడు నారాయణరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో షేర్ షామీర్ భాష,కోలామురళి,తాటిబోయినధనటిడిపికార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# రెడ్డికత్తువలో ఇంటర్మీడియట్ విద్యార్థి అనుమానాస్పద మృతి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల పరిధిలోని రెడ్డికత్తువ లో ఇంటర్మీడియట్ విద్యార్థి శవం లభ్యం అయ్యింది. వివరాలుఇలా ఉన్నాయి. కలసపాడు మండలం ముద్దం వారి పల్లె గ్రామానికి చెందిన ఇమ్మానియేల్ పోరుమామిళ్ల పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. రెండు రోజుల ఇమ్మానుయేల్ తండ్రి కొడుకు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పోరుమామిళ్ల పట్టణానికి చెందిన డంపింగ్ యార్డ్ వెనుక భాగాన రెడ్డికత్తవలో సోమవారం ఇమ్మానియేల్ శవంగా కనిపించడంతో తండ్రి బోరునవిలపించాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ప్రొద్దుటూరు నూతన భారతీయ జనతా పార్టీ నగర కమిటీ ఎంపిక



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు భారతీయ జనతా పార్టీ 1వ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు సోమవారం భారతీయ జనతా పార్టీనగర కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నంగునూరు ఓబులయ్య, కోశాధికారిగా దొంతు మురళీకృష్ణ, కార్యదర్శులు డింగిమల్ల సురేంద్రబాబు మార్తాల సరోజ,గిద్దలూరు మోహన్ కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా మార్తాల ఓబుల్ రెడ్డిని ప్రకటించారు. వీరి సేవలకు గుర్తింపుగా వీరికి పదవులు అందజేశారు.దాదాపు వీరు పది సంవత్సరాల నుండి పార్టీ కోసం పని చేస్తున్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్ ముత్యాల శ్రీశ్రీ రాష్ట్రకౌన్సిల్‌సభ్యురాలు ఎన్‌కుమారి జిల్లా ఓబిసిఅధ్యక్షులు వెంకట్ రాముడు, జిల్లాఓబీసీమోర్చాఉపాధ్యక్షులు పరమేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, పద్మనాభయ్య కార్యదర్శి హరికృష్ణ, చిన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

ఎంఈఓ ప్రసాదు

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ప్రైవేటుపాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 25 శాతం ఉచిత సీట్లకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ప్రసాదుతెలిపారు పేద వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలకు ఒకటవ తరగతిలో విద్య హక్కు చట్టపకారంఉచితంగా సీట్లను భర్తీచేయడంజరుగుతుందన్నారు మండలంలోని అర్హులైన వారు వారి పిల్లలకుఫిబ్రవరి20నుంచిమార్చి 10తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు మార్చి 25వ తేదీన లాటరీ విధానంలో విద్యార్థులకు ఉచిత సీట్లు కేటాయిస్తారన్నారు అందులో అనాథలు దివ్యాంగులు హెచ్ఐవి బాధితులు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు అన్నారు ఈ అవకాశాన్ని పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముడమాల ప్రభాకర్ రెడ్డి



**అట్లూరు, మేజర్ న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధాజన్మదినంసందర్భంగా సోమవారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి వైసిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముడ మాల ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నం అవుతూ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ఇవ్వా లని బద్వేల్ నియోజకవర్గ ప్రజల కోసం ప్రగతి పథంలో నడిపిం చేందుకు ప్రజాసేవలో ముందుకు కొనసాగాలని కోరారు

## బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా సుష్మా



**వేంపల్లె మేజర్‌న్యూస్:** బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెడబల్లి సుష్మా ని ఆ పార్టీ అధిష్టానం నియమించింది. గతంలో సుష్మా జిల్లా ఉపాధ్యక్ష పదవి కూడా చేపట్టారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి, ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తూ మంచి గుర్తింపు పొందారు. దీంతో ఆమె సేవలను గుర్తిస్తూ ఏపి బిజెపి అధిష్టానం ఈ పదవి బాధ్యతలు అప్పగించడం జరిగింది. దీంతో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ పదవి బాధ్యతలు అప్పగించడం సంతోషాన్ని కలిగించిందని, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఆ పదవి బాధ్యతలపై సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, రాష్ట్ర నేతలు మధుకర్, దయాకర్ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జెవి సుబ్బారెడ్డికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైవిధ్య భరితం‘ కుంకుమ వనం ‘ నాటకం

– ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఎస్డీవి అజీజ్ రూప కల్పన చేసిన కుంకుమ వనం (చారిత్రక నాటకం )15వ శతాబ్దం నాటి ప్రణయ గాథలతో వైవిధ్య భరితంగా ఉందని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ప్రసిద్ధ నాటక కర్త ఎస్.డి.వి అజీజ్ రచించిన కుంకుమ వనం చారిత్రక నాటకాల సంపుటిని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారు కడపలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ నాటకాల సంపుటిలో కుంకుమ వనం,దేవ గర్భ, రామమ్మ బావి, త్యాగశీలి, దండయాత్ర, కర్నూలు నగరం, దేవసేన తదితర నాటకాలు ఉన్నాయన్నాయని, గతంలో జరిగిన విషయాలన్నీ చరిత్రగా చెప్పినా అందులో ప్రాముఖ్యతను సంతరించుకున్న ఘట్టాలను మాత్రమే తీసుకుని అజీజ్ సందేశాత్మకంగా తీర్చిదిద్దారన్నారు.చారిత్రక నాటకాలు అయిన వీటిని ఆధునిక దృక్పథంతో నేటి సమాజానికి అవసరమయ్యే విధంగారాయడం అజీజ్ మేధాశక్తికి నిదర్శనమని, ఈనాటకాలద్వారా ఆనాటి సామాజిక వ్యవస్థ, రాజకీయాలు, ప్రజల జనజీవనం ఎలా ఉండేదోమనకళ్లకు కట్టినట్టుగా చూపించారన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం గౌరవ సలహాదారులుఅలపర్తిపిచ్చయ్య చౌదరి ప్రసంగిస్తూ విలక్షణమైన పాత్రల సృష్టి,చక్కని సంభాషణలు, సన్నివేశాల రూప కల్పనతో అజీజ్ నాటకాలను రాశారన్నారు.గతంలో ఆయన రాసిన పాలె గాడు, తెర్నేకంటి ముట్టడి, వీరనారి,బుడ్డా వెంగళరెడ్డి, కర్నూలు జిల్లాలో గాంధీజీ పర్యటన, గులాం రసూల్ ఖాన్,అల్లూరి సీతారామరాజు, టిప్పు సుల్తాన్ నాటకాల్లో కొన్ని నాటకాలు ఇతర భాషల్లోకి అనువదించబడడం అభినందనీయమన్నారు. రచయితల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ అజీజ్ నాటక కర్తగానే కాకుండా పరిశోధన గ్రంథాలు, నవలలు కథలు కూడా రాశారన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య ప్రసంగిస్తూ బహు గ్రంథ కర్త అయిన అజీజ్ సాహిత్య రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కందుకూరి, ఉగాది, హంస పురస్కారాలతో పాటు హైదరా బాద్ తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారాన్నికూడా అందుకోవడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో దుర్గా భవాని, వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి,డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, డాక్టర్ ఏవీఎస్ రాజు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి

– పిఆర్‌సీ కమిషన్ నియమించాలి



**రాజంపేట,మేజర్ న్యూస్;** రాజంపేట డిఆర్సి నందు జరిగిన యుటిఎఫ్ సమావేశంలో పోస్ట్ కార్డ్సువిడుదలచేస్తూపీఆర్సీ కమిషన్ నియమించాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షన్ బకాయిలుచెల్లింపునకురూట్‌మ్యాప్ ప్రకటించాలని జిల్లాకార్యదర్శులు వెంకట సుబ్బయ్య,రమణ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి పై డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పై చిలుకు పైగా పోస్ట్ కార్డులను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో వారు మాట్లాడుతూ సీపీయస్‌రద్దుచేయాలని,2004కుముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, హెల్త్ కార్డుల మెడికల్ బిల్లుల – సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలోయుటీఎఫ్‌రాజంపేట మండలఅధ్యక్షుడునాగేంద్ర,గౌరవాధ్యక్షులు సాంబశివ రావు,కోశాధికారిశివకుమార్, ఉపాధ్యా యులు రవిచంద్రప్రసాద్,సూర్యారావు,సుబ్బా రాయుడు, వెంకటసుబ్బయ్య, వెంకట రమణ, చంద్రారెడ్డి, ఈశ్వర రాజు,భాస్కర సూరి, దేవిడ్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గౌరవ అవార్డు అందుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** సోమవారం ఫిబ్రవరి 8వ తేదీన కడప నగరంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ గౌరవ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు గర్వకారణంగా నిలిచే విధంగా, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సయ్యద్ మెహతాజ్ బేగం ప్రతిష్టాత్మక ఏపీ గౌరవ అవార్డును అందుకున్నారు.సామాజిక సమస్యలపై ప్రజల్లోఅవగాహన కల్పించడం, మహిళల హక్కుల పరిరక్షణ, పేద, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం వంటి అంశాలలో ఆమె చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అందజేసారు. కొన్ని సంవత్సరాలుగా మానవ హక్కుల ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ అన్యాయానికి గురైన వారికి ధైర్యంగా నిలబడుతూ న్యాయం కోసం పోరాడిన ఆమె సేవలు ప్రజల హృదయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ పురస్కారాన్ని వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సారీ స్వయంగా ప్రదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సయ్యద్ మెహతాజ్ బేగం సేవలు కేవలం ఒక ప్రాంతానికే కాకుండా రాష్ట్ర స్థాయిలో అనేక మందికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఆమె చేసిన సేవా కార్యక్రమాలు మానవ హక్కుల రంగంలో ఒక ఆదర్శంగా నిలుస్తాయనిప్రశంసించారు. ఈ అవార్డు అందుకోవడం తనకు మరింత బాధ్యతను పెంచిందని మెహతాజ్ బేగం ఈ సందర్భంగా తెలిపారు. తనను ఈ గౌరవానికి నామినేట్ చేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్‌కిఆమెహృదయపూర్వకకృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన సేవా కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తున్న కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకుప్రత్యేకధన్యవాదాలుతెలిపారు. ప్రస్తుతం వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షురాలు మహిళా విభాగంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సయ్యద్ మెహతాజ్ బేగం భవిష్యత్తులో మరింతవిస్తృతంగాసేవాకార్యక్రమాలుచేపట్టి సమాజంలో మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఈఅవార్డుఆమెసేవలకులభించిన గౌరవంతోపాటు,రాష్ట్రవ్యాప్తంగామానవహక్కుల ఉద్యమానికిమరింతబలాన్ని చేకూర్చిన ఘనతగా నిలిచింది.

# మదనపల్లె టెర్రకోట బొమ్మలకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు

– మిట్స్ వర్శిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ,మదనపల్లెలోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) వారు మదనపల్లె టెర్రకోట మరియు కుండల తయారీలకు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం చెన్నై జీఐ రిజిస్ట్రీకి సమర్పించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.చేతితో తయారు చేయబడిన ఉపయోగపడే మరియు అలంకరణ మట్టి పాత్రలకు ప్రసిద్ధి చెందిన మదనపల్లె యొక్క టెర్రకోట మరియు కుండల తయారీకి మదనపల్లె ఒక ప్రత్యేక కేంద్రమని అన్నారు.మదనపల్లె టెర్రకోట మరియు కుండల దరఖాస్తును మదర్ ఇండియా టెర్రకోటా ఆర్టిసాన్స్ మ్యూచువల్లీ ఎయిడ్ కో-ఆపరేటివ్ సొసైటీ తరుపున దాఖలు చేసినట్లు ఆయన అన్నారు.ఈ క్రాఫ్ట్ సమీపంలోని నది ఒడ్డులు గుంటల నుండి సేకరించిన స్థానిక ఎరుపు,పోరస్ బంకమట్టినిఉపయోగిస్తూ,చేతివృత్తులవారు మన్నిక కోసం రెండు నుండి మూడు బంకమట్టిని కలుపుతారన్నారు.ఈ క్లస్టర్‌లో మదనపల్లె మరియు సమీపంలోని పలమనేరు ప్రాంతాలలో దాదాపు 287 మంది చేతివృత్తులవారు ఉన్నారన్నారు. సందర్భంగా యూనివర్సిటీ మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్‌సెంటర్ (మిట్స్ -ఐ.పీ.ఎఫ్.సి) మిట్స్ ఆర్‌అండ్ డిసెల్ యొక్కచురుకైన ప్రయత్నా లను మిట్స్‌యూనివర్సిటీవ్యవస్థాపకఛాన్సలర్ డాక్టర్‌ఎన్. విజయభాస్కర్‌చౌదరిఅభినందించారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్ (ఆర్‌అండ్‌డి) డాక్టర్ తులసిరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ (ఆర్‌అండ్ డి) డాక్టర్ పి.శివయ్య,అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన



**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ. హెచ్. సి)లో నిర్వహించే నెలవారీ వైద్య పరీక్షల కార్యక్రమం సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సోమవారం నిర్వహించారు. ఎ.పి.సి.యన్ యఫ్. మార్కెటింగ్ విభాగం ఆధ్వర్యంలో మండల డి.యం. యం.టి. రాజశేఖర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతోఈఅవగాహనకార్యక్రమం చేపట్టారు. పీ. హెచ్.సి వైద్యాధికారి సమక్షంలో జరిగిన ఈ ప్రదర్శనలో శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ రసాయన ఎరువులు,పురుగుమందులతోపండించిన ఆహార పదార్థాలు ఆరోగ్యంపై కలిగించే ప్రభావాన్ని వివరించడంతో పాటు, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ధాన్యాలు, కూరగాయలు, పండ్ల ఉపయోగాలను గర్భిణీలకు తెలియజేశారు. మండల వైద్య అధికారి సాయి తేజ మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తీసుకునే పోషకాహారం తల్లి ఆరోగ్యానికే కాకుండా గర్భంలో పెరుగుతున్న శిశువు ఎదుగుదలకు ఎంతో కీలకమని సహజ పద్ధతుల్లో పండిన ఆహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన తరాలను నిర్మించేందుకు ఇది దోహదపడుతుందని అవగాహన కల్పించారు. రసాయన అవశేషాలు లేని ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు కూడా ప్రదర్శనలో ఉంచిన ఉత్పత్తులపై ఆసక్తి చూపుతూవివిధప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయసిబ్బంది , గర్భిణీస్త్రీలు,పీ. హెచ్.సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# పాస్టర్ల గౌరవ వేతనం విడుదలకు కృషి చేసిన సీఎం చంద్రబాబు రుణపడి ఉంటాం

**– టీడీపీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు**



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పాస్టర్లకు 12 నెలల గౌరవ వేతనం విడుదల చేసేందుకు కృషి చేశారని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, టిడిపి అధికారంలో ఉంటేనే క్రైస్తవులు బాగుపడతారన్నారు. టిడిపి పార్టీ క్రైస్తవుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందాల్సిన 12 నెలల గౌరవ వేతనాన్ని పాస్టర్ల అకౌంట్ లోకి ఒక్కొక్కరికి 60 వేలు జమ చేసారని తెలియజేశారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగంగానే క్రైస్తవులు అభివృద్ధి చెందాలనిఆలోచనతోఅన్నివిధాలుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. త్వరలోనే నూతన ఎన్రోల్మెంట్ నోటిఫికేషన్ వస్తుందని పాస్టర్లందరూ చర్చికి సంబంధించిన డాక్యుమెంట్లురెడీచేసుకోవాలనిఈటె స్వామిదాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల రమేష్ రెడ్డి ,పాస్టర్ సామ్యూల్, యెషయా, ప్రభు దాసు పాల్గొన్నారు.

# అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు

- దుర్వాసనలు వెదజల్లుతున్న పట్టించుకోని అధికారులు
- రోగాలను బారిన పడితే కారకులు ఎవరు
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోనిరోటరీపురంలోరోడ్లుడ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు యుద్ధ ప్రాతిపదికన ఈ ఏరియాలో రోడ్లు డ్రైనేజీలు వేస్తామని చెప్పడం జరిగిందని ఆయన పదవీకాలం ఐదు సంవత్సరాల అయిపోయినా కూడా ఇంతవరకు రోటరీ పురం ప్రజల సమస్యను పట్టించకపోకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రోటరీ పురం లో రోడ్లు డ్రైనేజీ సమస్యల గురించి ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ పురంలో రోడ్లు డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని ఆయన అన్నారు. రోడ్లు తొగి అలానే వదిలేయడం చాలా దారుణమన్నారు. డ్రైనేజీలు లేక కాలువలలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయన్నారు. మురుగునీరు ఎక్కువ నిల్వ ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు వెంటనే పనులు పూర్తి చేస్తామని చెప్పి ఇంతవరకు డ్రైనేజీ రోడ్లు వేయకపోవడం దారుణమన్నారు. తోటరి పురం ప్రజల అనుభవిస్తున్న ఇబ్బందులను చూస్తేబాదేస్తుందన్నారు. వెంటనేఅధికారులు స్పందించి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాల న్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్‌పార్టీఆధ్వర్యంలో ధర్నా చేసేందుకుకూడాసిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు విజయ,బీసీసెల్అధ్యక్షులునాగరాజు,పట్టణం ఉపాధ్యక్షులు చంద్ర బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి, ప్రమోద్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ పాక సురేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** : కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి సోమవారం 46వ డివిజన్‌లోని దర్గామిట్ట ప్రాంతంలోని జాఫర్ ఖాన్ మసీదు వద్ద ఎంపీ ల్యాండ్స్ నిధులలో 2 లక్షల రూపాయలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ పాక సురేష్ మాట్లాడుతూ 46 వ డివిజన్ అక్కాయ పల్లె పంచాయతీ ఉన్నపటి నుంచి శాస్త్రి నగర్, అక్కాయ్య పల్లె ప్రాంతాలు విస్తరించాయని అన్నారు. ఎమ్మెల్సీరామచంద్రారెడ్డి,మాజీ కార్పొరేటర్‌నాగమల్లారెడ్డి చొరవతో గత పది సంవత్సరాల నుండి డివిజన్లో అనేక సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే జనరల్ ఫండ్స్ లో సీసీ రోడ్, డ్రైనేజ్ ల కొరకు 25 నుంచి 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలోనే పెండింగ్ ఉన్న పనులను చేపట్టడం జరుగుతుం దని పేర్కొన్నారు. స్థానిక నాయకులు కాంట్రాక్ట్ పనుల బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు ఆపేశామని మేయర్ దృష్టికి తీసుకురాగా ఇంజనీరింగ్ అధికారులు ఏ ఈ నిరూపతో కాంట్రాక్టర్ బిల్లులు క్లియర్ చేపించి పనులను ప్రారంభించే విధంగా చేయాలని ఆదేశించారు. శానిటేషన్ అధ్వానంగా ఉండడం గమనించి వెంటనే తొలగించాలని సెక్రటరీని చేయించాలని మేయర్ ఆదేశించారు. డివిజన్ లో మూడు క్లాప్ ఆటోలకు 6 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేయడం వలన డివిజన్ లోని రోడ్లు డ్రైనేజ్ లు శుభ్రం చేయడానికి ఇబ్బంది కలుగుతుందని మూడు ఆటోలను రెండు ఆటోలకు కుదించి డివిజన్ శానిటేషన్ పనులు క్లీన్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంహెచ్ఓ రమేష్ కు తెలిపారు. ఖాళీ జాగలలో డ్రైనేజ్ వాటర్ చేరడం వలన చెట్లు పెరిగి పోయి విష పురుగులు తిరుగుతున్నాయని ఖాళీ జాగా యజమానులకు నోటీసులు జారీ చేసి క్లీన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మేయర్ పాకసురేష్‌తెలిపారుఈకార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు రంజన్ రెడ్డి, బాలస్వామి రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి , సచివాలయ సెక్రెటరీ లు అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి విముక్తి కోసం సమిష్టి కృషి అవసరం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వెట్టి చాకిరి విముక్తి కోసం సమిష్టి కృషి అవసరమని వివిసి కమిటీ కన్వీనర్ అజయ్ కుమార్, సుభాష్ బాబులు తెలిపారు. సోమవారంస్థానికప్రెస్‌క్లబ్‌లోఏర్పాటుచేసినసమావేశంలో వారు మాట్లాడారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్ట ప్రకారం 1976 లో దేశవ్యాప్తంగా వెట్టి చాకిరీ రద్దు చేసిందని చెప్పారు. అప్పు తీర్చడానికి ఎవరిని బలవంతంగా పనిచేయమని ఒత్తిడి చేయకూ డదన్నారు. వెట్టి చాకిరి నేరాలు శిక్షార్హమైనవని చెప్పారు. పోలీసులు ముందస్తు అనుమతి లేకుం డానే కేసు నమోదు చేసి దర్యాప్తుచేయవచ్చని చెప్పారు. ఈ వ్యక్తిచాకిరి కేవలందోపిడీ మాత్రమే కాకు ండా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చట్టం కింద వస్తుందని పేర్కొన్నారు. అనంతరం హేతువాద సంఘంనాయకులు సిఆర్విప్రసాద్, రాయలసీమ ఎస్సీఎస్టీ హ్యూమన్ రైట్స్ సంస్థ అధ్యక్షులు జేవి రమణ మాట్లా డుతూ గతంలో తాము కూడా గిరిజన ప్రాంతాల్లో పర్యటించి అనేకమందికి విముక్తి కలిగించి, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకా లను అందిం చడం జరిగిం దని చెప్పారు. ఈవిషయంలో ప్రభుత్వం కూడా దృష్టిసాధించి ఆవర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు

# తిరుపతిలో దేవాంగ నిత్య అన్నదాన సత్రం



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్** : శ్రీ శ్రీనివాస ఉమా రామలింగేశ్వర దేవాంగ నిత్య అన్నదాన సత్రంలో దేవల మహర్షి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న దేవాల మహర్షి దేవాంగ యూనివర్సిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ మెంబర్స్, తిరుపతి ప్రాంతంలో నివాసం ఉంటునటువంటి దేవాంగ కుల పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రస్తుతం జరుగుతున్న అభివృధి కార్యక్రమాలను ,రాబోవు రోజుల్లో యూనివర్సిటీ అభివృద్ధి కోసం చేయవలసిన కార్యక్రమాల గురించితెలియపరచడంజరిగినది. ఈకార్యక్రమానికిఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రలలోని అనేకప్రాంతాలనుంచి కమిటీసభ్యులు,కుల బాధ్యులు విచ్చేసి వారి అభిప్రాయాలు కూడా తెలియడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆతిధ్యం ఇచ్చిన , శ్రీ శ్రీనివాస రామలింగేశ్వర దేవాంగ నిత్య అన్నదాన సత్రంతిరుపతికమిటీసభ్యులకుసూళ్లూరుపేటవాస్తవ్యులుమన్నె ముద్దు శ్రీనివాసులుకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు కు చెందిన శ్రీ దేవలమహర్షిదేవాంగయూనివర్సిటీవైస్‌ప్రెసిడెంట్‌మధు దేవాంగ పాల్గొన్నారు.

# విధుల్లో లేని సిబ్బందిపై చర్యలు

**మంత్రి ఆదేశాలతో జిల్లా వైద్యాల శాఖ అధికారి విచారణ**

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఈనెల 8న ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీలో లేని సకాలంలో రాణి సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. ఈనెల 8న కాళహస్తికి చెందిన భక్తుడు కళ్ళు తిరిగి పడిపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా సిబ్బంది లేని విషయమై వచ్చిన కథనాలపై మంత్రి స్పందించారు. విచారణ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారినాగరాజు సోమవారం సాయంత్రం ఆసుపత్రి సందర్శించిజరిగినసంఘటనపై విచారణ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్లను ఇద్దరి నియమించాలని ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి విన్నవించారు. ప్రముఖ యాత్ర స్థలంలో ఇలాంటి సంఘటనలు జరిగితే ఆరోగ్య శాఖ అవమానకరంగా ఉంటుందని దీనిపై దృష్టి సారించాలని కోరారు ఆయనతోపాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్ డాక్టర్ సంపత్ కుమార్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సత్య సిహెచ్ఓ సాంబశివరెడ్డి పుష్ప రాజ్ హెల్త్ అసిస్టెంట్ మాధవ తదితరులు ఉన్నారు



# కృషి,పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు



### 11వ బెటాలియన్ కమాండెంట్ కే. ఆనంద రెడ్డి

**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏపియస్పీ 11వ బెటాలియన్ కమాండెంట్ కే.ఆనంద రెడ్డి అన్నారు. సిద్ధవటం మండలం భాకరాపేట సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్ 1994 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ హుస్సేన్ కుమార్తె రిజ్వానా ఇటీవలవిడుదలైన గ్రూపు -1 ఫలితాల్లో విజయం సాధించి సివిల్ డీఎస్పీగా ఎంపికైన విషయం విధితమే.ఈ సందర్భంగా బెటాలియన్లో ఆమెకు ఆదివారం అభినందన సభను 1994 బ్యాచ్ పోలీసులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ కే.ఆనంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ చదువుల పట్ల అంకితభావం ఉంటే ఏలక్ష్యాన్నైనాసాధించవచ్చన్నారు.విద్యే భవిష్యత్తుకు పునాది అని, క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే ఉన్నత స్థానాలు సులభంగా చేరుకోగలమన్నారు. 1994 బ్యాచ్ కు చెందిన పోలీసులు, అధికారులు మాట్లాడి ఆమెను కొనియాడారు. రిజ్వాన మాట్లాడుతూ ఈ విజయం సాధించడానికి మా అమ్మానాన్న కృషి ఎంతైనా ఉందని తెలిపారు.ఈ విజయంనాఒక్కరిదికాదని నా తల్లి తండ్రులు,1994బ్యాచ్ 11వ బెటాలియన్ కుటుంబ సభ్యుల అందరిదని తెలిపారు. ఇంతమంది నన్ను సన్మానించడం నాకు చాలా ఆనందంగా ఉందని బెటాలియన్లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలకు పోటీ పరీక్షలు రాసేవారికి సలహాలు ఇస్తానని చెప్పారు. అనంతరం ఆమెను సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ 14 వ బెటాలియన్ కే.ప్రభుకుమార్, అసిస్టెంట్ కమాండెంట్ పీ.ఎన్.డి ప్రసాద్,పి. రాజశేఖర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎస్ఐ మల్లికార్జున రెడ్డి

**నందలూరు మేజర్‌న్యూస్:** విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగాఆహారం విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సేవా కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, విశిష్ట అతిథులు హాజరై విద్యార్థులకు తమ ఆశీస్సులు అందించనున్నారు. గ్రామ ప్రజలందరూ, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరై ఈ సత్కార్యాన్ని విజయవంతం చేసి, మన పిల్లల భవిష్యత్తుకు బలమైన బాట వేయాలని కోరుకుంటున్నాం.కార్యక్రమంలోముఖ్యఅతిథిగా నంద లూరు ఎస్సై మల్లికార్జున్రెడ్డి పాల్గొనడం జరిగినది. హెడ్మాస్టర్.పద్మజ,గణపతిసుధాకర్.సాయి మహేశ్వరి , బొజ్జ అనంత తీర్థ చారి చారి . అనకాల నరసింహ. స్పాన్సర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# వెట్టి చాకిరి నిర్మూలన చట్టానికి 50 వసంతాలు

- వెట్టిచాకిరి స్వస్తి పలుకుదాం...పోస్టర్స్ విడుదల
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్ న్యూస్** : వెట్టిచాకిరి చట్టానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అన్నమయ్య జిల్లా వెట్టి చాకిరి విమోచన కమిటీ ఆధ్వర్యంలో మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా పోస్టర్లు సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవుని మేధాశక్తి ఖండాంతరాలు దాటి,కంప్యూటర్ యుగంలో సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా,ఇంకా వెట్టిచాకరి ఉండడం దురదృష్టకరమని పేర్కొన్నారు.వెట్టి చాకిరి నిర్మూలన కోసం ముఖ్యమంత్రి ఆదేశాలతో అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.చట్టానికి లోబడి పని చేస్తున్న ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని పథకాలను అందిద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యక్తి విమోచన



కమిటీ కన్వీనర్ (ఫోర్డ్ సంస్థ డైరెక్టర్) జిల్లా లలితమ్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వెట్టి చాకిరి నిర్మూలన కోసం భారత రాజ్యాంగం రూపొందించిన వెట్టిచాకిరి నిర్మూలన చట్టం 1976కు 50 వసంతాలు పూర్తయిందని,భారత దేశంలో ఇంకా వెట్టిచాకిరి వివిధ రూపాలలో జరుగుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి నిర్మూలన కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్న ప్రాంతాలు, పనులు వేరైనప్పటికీ వెట్టిచాకిరి మాత్రం ఒకటేనని తెలిపారు.లేబర్ కమిషనర్ సులోచన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్న వెట్టి చాకిరీ ని నిర్మూలించడానికి తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు.అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుస్సేన్ మాట్లాడుతూ ఫోర్డ్ ఆధ్వర్యంలో 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు వారం రోజులపాటు మదనపల్లె పరిసర ప్రాంతాలలో వెట్టి చాకిరి జరుగుతున్న ప్రాంతాలను సందర్శించడం జరుగుతుందన్నారు.వెట్టి చాకిరి,బాల కార్మికులు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వెట్టి విమోచన సభ్యులు పియర్స్ సొసైటీ చంద్రశేఖర్,జివిఎస్ బాబు,చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రటరీ కవిత,ధాత్రి ఫౌండేషన్ స్వాతి, ఫోర్డ్సంస్థప్రతినిధులు సుభాషిని, స్వర్ణకు మారి, జయలక్ష్మి,జలజాక్షి,నరసింహాలు పాల్గొన్నారు.

# శివ భారతి విజయం మాకు గర్వకారం

- గ్రూప్ 1 ఫలితాల్లో శ్రీ శివపార్వతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని విజయ కేతనం
- హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం

**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** పుల్లంపేట మండలం శ్రీ శివపార్వతి హై స్కూల్ పూర్వ విద్యార్థిని ఏపీపీఎస్సీ గ్రూప్- 1 ఫలితాల్లో ఎంపికైన సుంకర శివ భారతి విజయం మాకు గర్వకారణమని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. 2002 - 2007 విద్యా సంవత్సర కాలంలో మా పాఠశాలలో 2002లో 6 వ తరగతి లో ప్రవేశం పొంది, 2007లో ఎస్ఎస్సిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిందనీ, ఈ అమ్మాయి మండల పరిధిలోని యు వి అగ్రహారంలో చేనేతి వృత్తి కుటుంబానికి చెందడం,ఇదివరకే ఈ గ్రూప్ 1 ను 3 సార్లు ప్రయత్నించి, గ్రూప్ 2లో మన రాష్ట్ర రాజధాని అమరావతిలో ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ లో ఏఎస్ఓగాఉద్యోగంచేస్తూ,గ్రూప్ 1 సాధించాలనే లక్ష్యంతో ప్రయత్నించి ఎట్టకేలకు గ్రూప్ 1 కు ఎంపికై అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్గా భాధ్యతలు చేపట్టటం తమకు గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ సోమ బాలాజీ బాబు తెలి



యజేశారు.ఈ సందర్భంగా ఎస్. శివ భారతి మాట్లాడుతూ ఆ పాఠశాలలో నేను చదివేటప్పుడు కీ.శే. సోము. రామయ్య సార్ మంచి క్రమశిక్షణ, చదువు పట్ల శ్రద్ధ, భవిషత్తుపైన అవగాహన, ఇంగ్లీష్ సబ్జెక్ట్ పైన మంచి పట్టు సాధించడానికి ఆయన చేసిన కృషిని ఆనందంగా వ్యక్తపరిచారు.నేను యువి. అగ్రహారం నుండి పాఠశాలకు ప్రతిరోజు కాలినడకన వచ్చేదానినని, నేను శ్రీ శివపార్వతి హై స్కూల్ నందు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం విద్యార్థిగా ఉచిత విద్యను అభ్యసిస్తూ, ఇప్పుడు నేను గ్రూప్ 1 ఆఫీసర్ ను అయ్యాననీ,ప్రస్తుత పాఠశాల కరస్పాండెంట్ సోము. బాలాజీ బాబు నాకు మంచి మార్కులుపొందడానికినాపైమంచిశ్రద్ధ వహించాలని అప్పటి ఉపాధ్యాయులకు తెలిపి నన్ను ఇప్పుడు ఈ స్థాయికి చేయడంలో కృషి చేసిన వారందరికీ నేను ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని అన్నారు.సుంకర. శివ భారతి గ్రూప్ వన్ సాధించినందుకు పాఠశాల కరెస్పాండెంట్ సోము. బాలాజీ బాబు , ఏవో సోము. నిత్యానంద, 2006 - 07 విద్యా సంవత్సర ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాసులు ( ప్రస్తుత పుల్లంపేట సర్పంచ్.) , ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రవి, సోము. సాయి రూపెష్ , సోము. శశికళ,సోము.నాగలత, మునిప్రసాద్ , నరసింహ రావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా త్యాగరాజ స్వామి గ్రామోత్సవం



**ఖాజీపేట మేజర్ న్యూస్ :** త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారంగ్రామోత్సవాన్ని ఖాజీపేటనాయిబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామోత్సవాన్నిపురవీధుల గుండాఅత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రత్యేక మంగళవాయిద్యాలు,కోలాటంనడుమగ్రామోత్సవం కన్నుల పండువగాసాగింది.ప్రత్యేకంగా తయారుచేసిన రథంపై త్యాగరాజ స్వామిచిత్రపటాన్ని ఉంచి పురవీధులలో ఊరేగించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డి.ఎల్.రవీంద్రారెడ్డిని ఖాజీపేట నాయి బ్రాహ్మణులు ఘనంగా సన్మానించారు

## మృతురాలి కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం ఉప్పుటూరు కాలనీకి చెందిన సరోజనమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందింది వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులతో చరవాణిలో మాట్లాడారు ధైర్యంగా ఉండాలని పార్టీపరంగాఅండగాఉంటామనిభరోసానిచ్చారుఅనంతరం దహన సంస్కారాల కోసం పాలకొండు రాజశేఖర్ రెడ్డి 5000 రూపాయలను టిడిపి నాయకుడు జెసిబి సుబ్బారెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏఎంసి డైరెక్టర్ శివశంకర్, ఎంపీటీసీ చిన్న, పరశురాముడు, మల్లెం కొండయ్య, పెంచలయ్య, యేసయ్య, డీలర్ ఎల్లయ్య, మునెయ్య, వెంకటసుబ్బయ్య, లోకయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సైని ఘనంగా సత్కరించిన మండల టిడిపి నేతలు

**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** సిద్ధవటం ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన మండల ఎస్సై పోకల హారిక కు టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎస్సై పోకల హారిక మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో సోమవారం మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంతత వాతావరణం ఉండేటట్లుసహకరించాలని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తొలి మండల ఎస్సైగా బాధ్యతలు తీసుకొని శ్రీశైలదక్షిణ ముఖద్వారంగాపేరుగాంచిన సిద్ధవటంలో విధులు నిర్వహించడం శుభ పరిమాణమని తెలిపారు టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి



### – జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అర్జీలను స్వీకరించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి,సర్వే ఏడి భరత్ కుమార్,జిఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి,ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు.ప్రతి సమస్యను,ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని,కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరుశాతం పరిష్కరించాలన్నారు.ఇప్పటికే పెండింగులో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు.సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని,వారి సమస్యను సావధానంగా వినాలన్నారు.సమస్య ఏమిటి,దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని,చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల నుండి 345 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టరుకి వివిధ రకాల అర్జీలు సమర్పించారు.ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా,మండల స్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు రాష్ట్ర గౌరవ' పురస్కారం




**నందలూరు మేజర్‌న్యూస్:** మానవ హక్కుల పరిరక్షణలో విశేష కృషి చేసిన నందలూరు వాసి సయ్యద్ జుల్ఫీకర్కు ఆంధ్ర రాష్ట్ర గౌరవ అవార్డు లభించింది. కడపలో ఫిబ్రవరి 8వ తేదీన నిర్వహించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ వార్షిక సమావేశం మరియు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్. అన్సారీ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ గారు సయ్యద్ జుల్ఫీకర్‌కు అవార్డును అందజేశారు.మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, పేదలు-పీడితుల సమస్యల పరిష్కారంలో సయ్యద్ జుల్ఫీకర్ గారు చేసిన సేవలు ఆదర్శనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆయన నిరంతర సేవాభావాన్ని గుర్తించిఈప్రతిష్ఠాత్మకఅవార్డుకుఎంపికచేసినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ,రాష్ట్రస్థాయినాయకులు,మానవహక్కుల కార్యకర్తలు పాల్గొని సయ్యద్ జుల్ఫీకర్‌ను ఘనంగా అభినందించారు. ఈ అవార్డు తన సేవలకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని సయ్యద్ జుల్ఫీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఏపీ ఎన్జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వై. ప్రసాద్ యాదవ్



**కడప టౌన్, మేజర్ న్యూస్:** ఏపీ ఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు విజయవాడ ఎన్జీవో భవన్ నందు జరిగాయని కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులుతెలిపారు.ఈసంధర్భంగాఆయన మాటా ్లడుతూ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్, ప్రధానకార్యదర్శి డీవీ రమణ కార్యవర్గం లో ఉమ్మడి కడప జిల్లా నుండి నాల్గవసారి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ ను ఎన్నుకోన్నారని చెప్పారు. ప్రసాద్ గతంలో లక్కిరెడ్డిపల్లి ఎన్జీవో ఉపాధ్యక్షులుగా,అధ్యక్షులుగా 25 సంవత్సరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 9 సంవత్సరాలు ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేశారని తెలిపారు.వారిని రాష్ట్ర కార్యవర్గం లో పెట్టుకోవాలని రాష్ట్ర అధ్యక్షుల విద్యా సాగర్, రమణ లను కోరగా అవకాశం కల్పించారన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తిరిగి నన్ను నాల్గొవసారి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ కు,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డివి రమణకి,ఉమ్మడికడపజిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బి. శ్రీనివాసులుకి రుణపడి ఉంటాన న్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి నన్ను రాష్ట్ర కార్యవర్గం అవకాశం కు ప్రపోజ్ చేసిన కడప అధ్యక్షులు బి.శ్రీనివాసులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు నిత్య పూజయ్య, వాసన్, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులుకు, ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులుఆధ్వర్యంలోజిల్లా,తాలూకాల తో విజయవాడలో ఘనంగా గజమాలతో సన్మానించారు.

# గంగాధర్ శాస్త్రికి చిత్రపటం బహుకరణ



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** భవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రవచనకర్త గంగాధర్ శాస్త్రి కి పొద్దుటూరు నిత్య యోగ సాధన కేంద్రం తరపున చిత్రపటాన్ని బహుకరించారు. ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా అమ్మవారి శాలలో గంగాధర్ శాస్త్రి ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రోతలకు అద్భుతమైన తన గానామృతం చేత గీతా జ్ఞానాన్ని పంచిన గంగాధర్ శాస్త్రి కి నిత్య యోగ సాధన నిర్వాహకులు బాబు గురూజీ ఆధ్వర్యంలో చిత్రపటాన్ని బహుకరించడంజరిగింది.ఈకార్యక్రమంలో ధ్యాన మండలి గురుజి వెంకటరమణ, నిత్య యోగ సాధన సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆగని కేబుల్ వైర్ చోరీలు చోద్యం చూస్తున్న పోలీసులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఉన్న బొందిగుట్టలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు రైతుల పొలాల్లోని కేబుల్ వైర్ల చోరీలకు పాల్పడ్డారు. నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన సా రెడ్డి పెద్దబాబు రామచంద్రారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి తోటలో ఉన్న కేబుల్ వైర్ల ను దొంగల అపహరించి తీసుకెళ్లారు. ప్రతి వారంలో రెండు మూడు రోజులు కేబుల్ వైర్ల చోరీలు జరుగుతున్న సంబంధిత అధికారులు పోలీసులు చూసి చూడనట్లు వివరిస్తున్నారు తప్ప కేబుల్ వైర్ల చోరీలు చేసే దొంగలను మాత్రం పట్టుకోవడం లేదు. దీంతో పొలాల దగ్గర ఉన్న కేబుల్ వైర్ల చోరీలకు గురి అవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కేబుల్ వైర్ల చోరీలను గుర్తుతెలియ వ్యక్తులు అపహరించడం రైతులు తిరిగి మళ్ళీ వాటిని తోటల దగ్గర కేబుల్ వైర్లను అమర్చడం ప్రతి సారి ఇలానే జరుగుతూ ఉండడంతో రైతన్నలు తీవ్ర ఆందోళన గురి అవుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం వరుస కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప దొంగలను పట్టుకోవడంలో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి కేబుల్ వైర్లు దొంగతనాలు చేస్తున్న దొంగలను పట్టుకోవాలని రైతుల కోరుతున్నారు

# ప్రొద్దుటూరులో పరీక్ష ఉద్యమం

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వ్యాప్త పరీక్ష ఉద్యమంలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక పలు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు సమగ్రంగా సిద్ధమవ్వాలనే అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఓ రీజనల్ ఆర్గనైజర్ ఆదిల్ అహ్మద్ మరియు పట్టణ అధ్యక్షులు రోషన్ జమీర్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు విద్య జీవితంలోనే కాకుండా వారి భవిష్యత్తును నిర్ణయించే కీలకదశ అన్నారు. ఆ సమయంలో విద్యార్థులు భయాన్ని దూరం చేసుకొని సరైన ప్రణాళికతో క్రమశిక్షణగా చదివితే మంచి ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని వివరించారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉండటం, సమయానికి మంచి ఆహారం తీసుకోవడం, సరిపోయే విధంగా నిద్రపోవడంతో పాటు ఒక ప్రణాళికను రూపొందించుకొని చదివితే ఉన్నత లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో సిటీ సెక్రటరీ అఖిల్ మరియు సిటీ క్యాంపస్ సెక్రటరీ అబ్రార్ పాల్గొన్నారు.



# కడప ఉక్కు, రైల్వే లైన్, మెడికల్ కళాశాల అంశాలపై ఆర్ఎస్ఎఫ్ బైక్ యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కడప రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, కడపబెంగళూరు రైల్వే లైన్ పనులను వేగవంతం చేయాలని, పులివెందుల మెడికల్ కళాశాల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11, 12, 13 తేదీలలో బైక్ యాత్ర నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ తెలిపారు. ఈ యాత్రకు సంబంధించిన పోస్టర్లనుకడపఆర్ట్సకళాశాలలోఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మల మడుగు నుంచి ప్రారంభమయ్యే బైక్ యాత్ర కన్యతీర్థం, ముద్దనూరు మీదుగా పులివెందుల మెడికల్ కళాశాల, అక్కడి నుంచి రైల్వే లైన్ పనులు ఆగిపోయిన పెండ్లిమర్రి వరకు కొనసాగుతుందనితెలిపారు. అనంతరం కడపలో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు.కడప ఉక్కు పరిశ్రమకు శిలాఫలకం వేసి దశాబ్దాలు గడిచినా నిర్మాణం ముందుకు సాగలేదని, పాలకులు హామీలకేపరిమితం అవుతున్నారని విమర్శించారు. పరిశ్రమపూర్తయితేవేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం యువత ఇతర నగరాలు, విదేశాలకు వలస వెళ్తున్న పరిస్థితి మారాలంటే పరిశ్రమ నిర్మాణం అవసరమన్నారు. కడపబెంగళూరు రైల్వే లైన్ ప్రాజెక్టను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పూర్తి చేయాలని, ఇప్పటికే గణనీయంగా నిధులు ఖర్చు చేసినప్పటికీ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని తెలిపారు. ఈ రైల్వే లైన్ పూర్తయితే రవాణా, వ్యాపారం, విద్య, వైద్యంరంగాలకు మేలుజరుగుతుందని చెప్పారు. పులివెందుల మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ జరిగితే వైద్య విద్య, వైద్యం ఖరీదవుతాయని, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ బైక్ యాత్రను యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, ఉపాధ్యక్షులు శివ కేశవ, నాయకులు షరీఫ్, అభిలాష్, రాజు, అర్జున్ రెడ్డి, గురు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్వరికి బాకీపడ్డ సొమ్మును ఎగ్గొట్టేందుకే డ్రామాలు

– లక్ష్మీ సుకన్యను మోసం చేయడం అలవాటే – చిప్పిలికి చెందిన బాధితులు ఆవేదన



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చిప్పిలికి చెందిన లక్ష్మీ సుకన్యనే మోసకారి అని పలువురికి డబ్బులు ఇచ్చి,వారు తిరిగి సొమ్ము చెల్లించినా చెక్కులు,బాండ్లు ఇవ్వకుండా వేధింపులకు పాల్పడే మనస్తత్వం ఆమెదని చిప్పిలి గ్రామస్తులు స్పష్టం చేశారు.సోమవారం చిప్పిలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ స్థానికంగా ఉంటున్న రాజేశ్వరి,కృష్ణారెడ్డి దంపతులు గ్రామంలో ఎవరికి ఏకష్టం వచ్చినా ఆదుకునేమనస్తత్వంకలవారన్నారు.లక్ష్మీ సుకన్య ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ,గ్రామంలో అవసరం ఉన్న వాళ్లకి డబ్బులు ఇచ్చి వాళ్ల వద్ద చెక్కులు బాండ్లు తీసుకొని ఇచ్చిన సొమ్మును రెట్టింపు వసూలు చేసుకున్న తర్వాత చెక్కులు బాండ్లు వెనక్కి ఇవ్వకుండా వేధింపులకు పాల్పడుతోందన్నారు.ఇందులో భాగంగా రాజేశ్వరితో నమ్మకంగా ఉంటూ,తల్లితో సమానమనిబుట్టలో వేసుకుందని,దీన్ని ఆసరా చేసుకుని తరుగు,కూలీ,జీఎస్టీ లేకుండా బంగారు నగలు కొనిస్తాననిరూ.30లక్షలుతీసుకునిమోసం చేసినట్లు తేటతెల్లం చేశారు.అంతేకా కుండా కృష్ణారెడ్డిని పూచికత్తుగా వాడుకుని రూ.40 లక్షలు చీటీలు ఎత్తుకుందని,ఆ డబ్బులు అడిగినందుకే లక్ష్మి సుకన్య రివర్సులో రాజేశ్వరినే తనకు రూ.1.20 కోట్లు ఇవ్వాలని డ్రామా నడిపిందన్నారు.లక్ష్మి సుకన్య చెప్పేవన్నీ నిరాధార ఆరోపణలేనని కొట్టి పారేశారు.అమర మాట్లాడుతూ లక్ష్మిసుకన్య వద్ద తీసుకున్నఅప్పునుతీర్చేసినాచెక్కు,బాండ్లు ఇవ్వకుండా వేధిస్తోందన్నారు.రాధమ్మ మాట్లాడుతూ మా అల్లుడు రూ.50 వేలు తీసుకున్నాడని,రూ.లక్ష కట్టించుకుని బాండు ఇవ్వకుండా వేధిస్తోందన్నారు.మరోమహిళా మాట్లాడుతూ తాము రూ.3 లక్షలు తీసుకున్నామని,రూ.6 లక్షలు చెల్లించినా చెక్కులు,బాండ్లు ఇవ్వకుండా రేపు,మాపు అంటూ కాలం వెళ్లదీస్తోందన్నారు.ప్రభావతి మాట్లాడుతూ తక్కువ ధరకు బంగారు నగలు కొనిస్తానని నమ్మబలికిన లక్ష్మిసుకన్య తనవద్ద రూ.10 లక్షలు తీసుకునిమోసగించిందన్నారు.పోలీసులు చిప్పిలిలో విచారిస్తే లక్ష్మిసుకన్య మోసాలు బట్టబయలు అవుతాయని గ్రామస్తులు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తుపాకుల రాజాలి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామానికి చెందిన తుపాకుల రాజా జీవనోపాధి కోసం బొలెరో వాహనానికి డ్రైవర్‌గా వెళ్లి తన జీవనోపాధి సాహిం చేవాడుఈ క్రమంలో అరటికాయలు లోడ్ తీసుకొని కుప్పం వెళ్లి తిరిగి వస్తుండగా మదనపల్లె సమీపంలో గురువారం రాత్రి అతివేగంగా, వచ్చిన సిమెంట్ లారీ రాజా నడుపుతున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజా తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె పోలీసులు వెంటనే స్పందించి అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతోమెరుగైన వైద్యం కోసం వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం అతడిని తిరుపతిలోని రమాదేవి ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచాడు. మృతిచెందినతుపాకులరాజాకుభార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వీరంతారాజా సంపాదనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ముగ్గురు చిన్నపిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. రాజా మరణవార్త విన్న లింగాల గ్రామ ప్రజలు తీవ్రంగా కలత చెందారు. అందరికీ సౌమ్యుడు, మంచి వాడిగా పేరుపొందినరాజాఅతి చిన్నవయసులోనే మృతి చెందడంతో తుపాకులరాజాకుటుంబాన్నిప్రభుత్వంఆదుకోవాలనిగ్రామస్తులు కొడుతున్నారు.

# క్రైస్తవ పాస్టర్లకు సహాయం చేయుటకు ప్రభుత్వం సిద్ధం

క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఈటే స్వామిదాసు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఇండిపెండెంట్ క్రైస్తవ పాస్టర్స్ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్జీవో కాలనీ ఐక్య ఆరాధన ప్రార్థన మందిరం నందు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు,క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల రమేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈటి స్వామి దాసు మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్లకు గౌరవేతనం విషయంలో మొదటి విడత రూ.35000 రెండవ విడత రూ.60 వేలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రైస్తవ పాస్టర్లకి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందన్నారు.అమీర్ బాబు మాట్లాడుతూ కడపలో క్రిస్టియన్ భవనం కొరకు నా వంతుగా కృషి చేస్తాననన్నారు.పాస్టర్లకు ప్రభుత్వం ద్వారా మంచి పథకాలు అందుతున్నాయ న్నారు. చదిపిరాళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో థాంక్యూ సీఎంసార్‌కార్యక్రమంచేయడంఎంతో సంతోషమన్నారు. క్రైస్తవ పాస్టర్లకి రాబోయే రోజుల్లో ఇంకా మంచి మేలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ మాట్లాడుతూ యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ క్రైస్తవ పాస్టర్లకు గౌరవేతనం విషయంలో కంటిన్యూగా కొనసాగిస్తామని తెలిపారని వారు చెప్పిన మాట ప్రకారం పెండింగ్ లేకుండా గౌరవ వేతనం అందించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు అన్నారు. అలాగే మూడో విడత గౌరవ వేతనం పొందుటకు అర్హత కలిగిన వారికి సహాయం అందించాలని హానరోరియం కోసం కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లపై అనేక పర్యాయములు దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని తెలిపారు.ఈ మీటింగ్‌కు విచ్చేసిన పాస్టర్లు చక్కటి పాటలు పాడి ప్రార్థనలు జరిగించారు బద్వేల్ ప్రాంతపు దైవజనులు దేగల సామేలు వాక్య సందేశంఅందించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనగర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోనం సిలాస్, నాయకులు జయకుమార్, మైనార్టీ నాయకులు నాసిర్‌ఖాన్,పాస్టర్లుబోనంప్రభుదాసు, శామ్యూల్. మార్కు. విజయ శేఖర్, వందనం జాషువా. అనిల్. విజయ్ కుమార్, ఏసోబు, వందనం. రవికుమార్. జ్ఞానానందం సిస్టర్‌హెఫ్సీబా.జాన్ పాల్ రవిచంద్ర. ఎదిద్య. ప్రశాంత్ ఏసుదాసు. జకరయ్య. వినయ్ చంద్ర ఎలిషా ఆండ్రోస్. పాల్గొన్నారు



రాజంపేట మేజర్‌న్యూస్: రాజంపేట స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయం దగ్గర వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కు పీర్ మునికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపుమేరకు మేమందరం ఈ సమ్మెలో పాల్గొంటున్నాం కావున 12వ తేదీన విధులకు హాజరు కాలేము అని ఎమ్మార్వో పీర్ మునికు వినతిపత్రం సమర్పించి తెలియ పరిచాము. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడుచిట్వేల్ రవి కుమార్ సిఐటియు పట్టణ కన్వీనర్ పివి రమణ వీఆర్‌ఏ సంఘం నాయకులు రమణయ్య భాష వెంకటేశు ఎంవి రమణప్రసాద్ పాల్గొన్నారు.

# ఈ రెండు నెలలు దోమల బెడదపై అప్రమత్తంగా ఉండాలి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని వైద్యుడు డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి నెలల్లో దోమల బెడద మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నవంబర్ నుంచి జనవరి వరకు దోమలు గుడ్లు పెట్టిన కారణంగా ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరగడంతో వాటి సంఖ్య వేగంగా పెరుగుతోందని ఆయన తెలిపారు.దోమలు ముఖ్యంగా తెల్లవారు జామున మరియు సాయంత్రం వేళల్లో ఎక్కువగా కుడతాయని, గాలిలో తేమ ఉండటం వల్ల దోమల చురుకుదనం పెరుగుతుందని వివరించారు. ఈ కాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు కూడా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, కుండీలు, ట్యాంకులు, పాత టైర్లు, బాటిళ్లు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా శుభ్రంగా ఉంచాలని ఆయన వివరిం చారు. కిటికీలు, తలుపులకు దోమల జాలర్లు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో దోమల నివారణ మందులు, కాయిల్స్ లేదా యంత్రాలను వినియోగించడం మంచిదని ఆయన తెలిపారు.అలాగే, దోమల కాటు నుంచి రక్షణ కోసం పూర్తి చేతుల వరకు ఉండే దుస్తులు ధరించడం, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ప్రసన్నకుమార్ సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి దోమల నివారణ చర్యలు పాటిస్తే అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు.

# టైలర్ షాప్‌లో నగలు చోరీ



– లక్ష్మీ దేవిపై కేసు నమోదు

**పీలేరు మేజర్‌న్యూస్ :** టైలర్ షాపులో నగలు చోరీ కేసులో మహిళా టైలర్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ యుగంధర్ తెలిపారు. వివరాల మేరకుకెవిపల్లి మండలం గర్నిమిట్ట చింతమాకులపల్లికి చెందిన అపర్ణ(30) తన బట్టలను ,జాకెట్లు కుట్టించుకోవడానికిపట్టణంలోని సాయిరాం వీధిలో లక్ష్మీదేవి టైలర్ షాపుకు వెళ్లారు. శనివారంఅపర్ణబ్యాంకునుండి 41 గ్రాముల తమ నగలను విడిపించుకుని తన బ్యాగ్ లో పెట్టుకొని లక్ష్మీదేవిబోటిక్ సెంటర్ వద్దకు చంటి బిడ్డతో బట్టలు కుట్టించడానికి వెళ్లారు. బట్టలు కుట్టించు కోవడానికి కావాల్సిన ఇతర మెటీరియల్ తీసుకురమ్మని టైలర్ లక్ష్మీదేవి అపర్ణకు తెలపగా అపర్ణ బంగారునగలు ఉన్న బ్యాగ్ ను లక్ష్మీ టైలర్ షాప్ లోనే వదిలేసి వెళ్లడంతో తిరిగి వచ్చేసరికి బ్యాగులో బంగారు నగలు కనిపించలేదు. అప్రమత్తమైన అపర్ణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బొటిక్ సెంటర్ లో టైలర్ తల్లి కూతురు లను విచారించగా అపహరించిన బంగారు నగల ను బాత్రూంలోదాచిపెట్టినట్టుబోటిక్ లోని టైలర్స్ తల్లి, కూతురు ఒప్పుకున్నారు. ఒప్పుకోవడంతో వారిద్దరి పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నింగి నుండి నిఘా : డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ

– చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవించడం బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడులు సోమవారం కొనసాగాయి.గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ, పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూగుర్తించేచర్యలుతీసుకుంటున్నారు. అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని, వారికికౌన్సిలింగ్‌నిర్వహిస్తూ, చట్టపర మైన చర్యలు తీసుకుంటున్నారు.బుగ్గవంక పరీవాహక ప్రాంతం, రవీంద్రనగర్, గుర్రాలగడ్డ, రాయల్, రవి థియేటర్,నాగరాజుపేటతదితరప్రాంతాల్లో డ్రోన్‌కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించినట్లుతెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని కడప డి.ఎస్.పి ఎ. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.చట్టవ్యతిరేకకార్యకలాపాలకుపాల్పడే వారిపైకఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మడికయ్యల శివాలయం అభివృద్ధికి విరాళం

■ పసుపులేటి వరప్రసాద్ సేవాకార్యక్రమాలు ఆదర్శనీయం ■ శ్రీరామ్ చినబాబు,పసుపులేటి చలపతి ప్రశంసలు







**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పొన్నీటీపాళ్యం పంచాయతీ,చిప్పిలికి చెందిన పసుపులేటి వరప్రసాద్ సేవాకార్యక్రమాలు ఆదర్శనీయమని, శ్రీయోగభోగేశ్వర స్వామి ఆలయం (మడికయ్యల శివాలయం అభివృద్ధికి రూ.50 వేలు) విరాళం అందజేయడమే ఇందుకు నిదర్శనమని తెలుగు యువత రాష్ట్రఅధ్యక్షులుశ్రీరామ్‌చినబాబు,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రశంసించారు. సోమవారం శ్రీయోగభోగేశ్వర స్వామి ఆలయం నూతన కమిటీప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసం గా జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీరామ్ చిన బాబు, పసుపులేటిచలపతిలతోపాటు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి,బిజెపి సీనియర్ నేత చల్లపల్లె నరసింహారెడ్డి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,హజ్ కమిటీ స్టేట్ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి,సీడ్ మల్లికార్జున నాయుడు,నంద కుమార్,కలిశం ప్రకాష్ నాయుడు,మహబూబ్ ఖాన్,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోళపాలెం దేవేంద్ర, బండి అమర,వార్డు మెంబర్ నాగరాజు, చామంతుల మల్లిక తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు రాజకీయాలు ,ఇటు సామాజిక కార్యక్రమాల్లో పసుపులేటి వరప్రసాద్ చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. శ్రీయోగభోగేశ్వరస్వామి ఆలయ కమిటీ డైరెక్టరుగా ప్రమాణస్వీకారంచేసిన వెంటనే ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళంగా ఇవ్వడం ఆయనఆధ్యాత్మికతకు అద్దం పడుతోం దన్నారు.దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకుఅతీతంగా పొన్నీటీ పాళ్యం పంచాయతీలో అందరివాడిగావరప్రసాద్ గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.శ్రీ యోగ భోగేశ్వర స్వామి ఆశీస్సులతో పసుపులేటి వరప్రసాద్ రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని,ప్రజలకు మరింత సేవ చేయాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొప్పల వెంకటరమణ,పెద్దఎత్తున కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో బొప్పాయి సాగు, వార్షిక సమావేశంలో శాస్త్ర వేత్తలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** 13వ అఖిల భారత ఫల పరిశోధన పథకం యొక్క వార్షిక సమావేశం 2026 ఫిబ్రవరి 9 వ తేదీన జి బి పంత్ వ్యవసాయ సాంకేతిక విశ్వవిద్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ చవాన్, గౌరవ ఉపకులపతి ముఖ్య అతిథిగా, డా. ప్రకాష్ పాటిల్ ప్రాజెక్టు కోర్డినేటర్ ఇతర డైరెక్టర్లు, అధికారులు 150 మంది శాస్త్రవేత్తలు వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సమన్వయ ఫల పరిశోధన పథకం కింద యస్ సి యస్ పి పథకం కింద డాక్టర్ వై ఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధన స్థానం అనంతరాజుపేట శాస్త్రవేత్తల సూచనలు పాటించి శాస్త్రీయ పద్ధతిలో బొప్పాయి సాగుచేసి అధిక దిగుబడి సాధించిన శ్రీ కూని. విశ్వనాథం ఓబనపల్లి గ్రామం, రైల్వేకోడూరు మండలం వారిని ఉత్తమ రైతుగా గుర్తించి ఘనంగా సత్కరించారు. రైతు శ్రీ కూని విశ్వనాథం మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో బొప్పాయి సాగు చేయడానికి శాస్త్రీయ సాంకేతికపరిజ్ఞానం అందించిన ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కెఎం యువరాజు కి, డాక్టర్ జి సందీప్ నాయక్ కి, డాక్టర్ వై యోహన్ కి ధన్యవాదాలు తెలిపారు. కూని విశ్వనాథం ఈ అవార్డు సాధించినందుకు గాను డాక్టర్ కె ఎం. యువరాజు , డాక్టర్ రామానందం , పరిశోధన సంచాలకులు డాక్టర్ కె ధనుంజయ రావు , గౌరవ ఉపకులపతిడా.వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయంవారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సర్వేంద్రియానం నేత్రం ప్రధానం



**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** మానవ శరీరంలో కళ్ళుచాలా ప్రధానమని వాటిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని కంటి వైద్య నిపుణులు ఓబులేసు ప్రధానోపాధ్యాయుడు ఆలీ అక్బర్ తెలిపారు సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు గతంలో ఉమ్మడి కడప జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు కంటి పరీక్ష నిర్వహించడంజరిగింది అప్పటిలో సమస్యగాఉన్న విద్యార్థులను గుర్తించి వారందరికీ కంటి అద్దాలుపంపిణీచేస్తున్నామని వారుతెలిపారు ఈ కార్యక్రమంలోసైన్సు ఉపాధ్యాయులుఇంద్రావతి సుబ్బారెడ్డి మల్లికార్జున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కర్నూలు చిత్తూరుజాతీయ రహదారిలోని నారాయణరెడ్డి పల్లె గ్రామం జగనన్న కాలనీ మలుపు వద్ద సోమవారం ఆటో, స్కూటర్ ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు రాయచోటి పట్టణానికి చెందిన జైపాల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్విచక్ర వాహనంలో సంబేపల్లి వైపు నుండి రాయచోటికి వెళ్తుండగా రాయచోటి నుండి జగనన్న కాలనీకి వెళుతున్న ఆటో పరస్పరం ఢీకొనడంతో జయపాల్ రెడ్డికి ప్రభాకర్ రెడ్డికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పిహెచ్సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము టి రోడ్డు 2, నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 30 మంది గర్భవతు లకుగైనకాలజిస్ట్‌డాక్టర్ వల్లం కొండు అనూష వైద్యపరీక్షలు చేసి గర్భవ తులకుసూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారి హిమ బిందు,కమ్యూనిటీ ఆర్గనైజర్.ఎం.వి. సుబ్బారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్.శోభారాణి, పిసిపిఎన్. డిటి.ఆక్ట్‌పైనగర్భవతులకు తల్లులకు అవగాహన కల్పించారు. గర్భవతులకు రక్తపరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు.

# పోలీస్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** పోలీస్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై చిన్నారెడ్డప్ప తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుల్లంపేట పట్టణానికి చెందిన తిమ్మారెడ్డి ఇంటిపై అతని బామర్ది మల్లికార్జున్ రెడ్డి మద్యం మత్తులో దాడి చేశాడు. దీంతో భయాందోళనకు గురైన తిమ్మారెడ్డి పోలీసులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు ఎడమ చేయి ఉంగరపు వేలును నిందితుడు కొరికి గాయపరిచినట్లు తెలిపారు.ఈ ఘటనపై నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బంగారు పతకం సాధించిన చిన్నారులు




**సిద్ధవటం మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పిఠాపురం మాజీశాసనసభ్యులు వర్మ విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలకు కడప జిల్లా సిద్ధవటం నుండి శ్రీ భారతి హై స్కూల్ చిన్నారులు సబ్ జూనియర్ కేటగిరీలో 20-25కేజీల విభాగంలో కే. ఈశ్వర్ రెడ్డి25-30 కేజీల విభాగంలో కె. సుశాంత్ బంగారు పతకం సాధించారు,వారివిజయంపట్లస్కూల్ యాజమాన్యం ప్రధానోపాధ్యా యురాలు ముక్కర నిర్మలాదేవి టైక్వాండో శిక్షకులు తిరుపతి ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ చిన్నారుల విజయం మరెందరో శ్రీ భారతి హై స్కూల్ చిన్నారులకు ఆదర్శంగా నిలుస్తుందని రాబోయే జాతీయస్థాయి క్రీడలలో కూడా మంచి పథకం సాధించి కోచ్ ఆంజనేయులుకు శ్రీ భారతి హై స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శ్రీ భారతీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ముక్కర నిర్మలాదేవి ఆకాంక్షించారు.

# చెట్టు నుండి జారిపడి దినసరి కూలి మృతి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని రేణుమాకులపల్లి పంచాయతీ కి చెందిన టేకుమాని రాజా (50) ఓ దినసరి కూలి. ఆయన కూలి పనిచేసి తన వృద్ధతల్లి ఈరమ్మ, భార్య మల్లేశ్వరి, ఇరువురు పిల్లల కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం చింత చెట్టుకాయలు రాల్పడానికి కూలి పని కోసం సుగాలివాని చెరువు సమీపంలో గానుగ ఇండ్లు వద్ద చింత చెట్టుపై నుండి చింతకాయలు రాల్పుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. హుటాహుటిన స్థానికులు కనుగొని చూడగాఅప్పటికేరాజామృతిచెందాడు.విషయంతెలుసుకున్న భార్య మల్లేశ్వరి, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం మమ్మల్ని ఎవరు పోషిస్తారు మాకు దిక్కు ఎవరంటూ కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు సైతం కన్నీరు మున్నీరుగా వినిపించారు. ప్రభుత్వం ఆ నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా అన్ని రకాలుగా ఆదుకోవాలని స్థానిక నాయకులు, ప్రజలు కోరుతున్నారు..

# క్వారీలో గల్లంతైన విద్యార్థి మృతి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** క్వారీ మధ్యలో ఏర్పడిన నీటిమడుగులో ఈత ఆడేందుకు వెళ్లిన విద్యార్థి గల్లంతై మృతి చెందాడు.ఈ సంఘటన ఆదివారం సాయంత్రం మదనపల్లె మండలంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లె పట్టణం,అప్పారావు తోటకు చెందిన అప్సర్ బాష,ఆలీమాస్ దంపతుల కుమారుడు మహ్మద్ అనాస్ (14) స్థానిక క్రిస్టోఫర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు.ఆదివారం సెలవు కావడంతో స్నేహితులతో కలిసి సాయంత్రం పోతుబోలు పంచాయతీ,క్వారీ మధ్యలో ఏర్పడిన నీటి మడుగులోకి ఈతకు వెళ్ళాడు.స్నేహితులతో కలిసి ఈత ఆడుతూ నీటిమడుగులో గల్లంతయ్యాడు.వెంటనే తోటి స్నేహితులు వెళ్లి తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు.తల్లిదండ్రులు పరుగున అక్కడికి చేరుకునిబిడ్డకోసంగాలించారు.సమాచారంఅందుకున్న అగ్నిమాపక సిబ్బంది శివన్న తన సిబ్బందితో వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు.రాత్రి కావడంతో బాలున్ని గుర్తించడం సాధ్యపడలేదు.తిరిగి సోమవారం ఉదయం గల్లంతైన విద్యార్థి కోసం గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు.కుమారుడి మృతదేహాన్ని చూసితల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు.క్వారీలో నీటిమడుగు ఏర్పడి ప్రమాదకరంగాఉన్నా,అధికారులుస్పందించకపోవడంవిచారకరమని పలువురుఆరోపిస్తున్నారు.తాలూకాపోలీసులుకేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నారు









## సంవత్సరాల విద్యుత్ సమస్యను పరిష్కరించిన రితీష్ రెడ్డి..!

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డయ్య గారి మఠం వీధిలో ఎన్నో సంవత్సరాల నుంచి పాత కరెంటు స్తంభాలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని వార్డ్ ప్రజలు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి దృష్టికి రెడ్డయ్య మఠం వార్డు ప్రజలు తీసుకువెళ్లడంతో వెంటనే వార్డు ప్రజలు సమస్యలను సవినయంగా విని సంబంధిత విద్యుత్ అధికారులతో ఫోన్లో చర్చించి తక్షణమే వారి సమస్య పరిష్కరించాలంటూ అధికారులను కోరగా విద్యుత్ అధికారులు స్పందించి వీధిలోని పాత కరెంటు స్తంభాలను తొలగించారు.

**కొత్త స్తంభాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు.** సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్ళగా సత్వరమే స్పందించి వీధి వాసుల సమస్యలను పరిష్కరించినందుకు వార్డ్ ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగల్ రెడ్డి. మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్. 33 వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్ సమస్యలను పార్టీ నాయకుడికి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది వీరికి రెడ్డయ్య మఠం వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభంను ఢీ కొట్టిన లారీ



పీలేరు మేజర్ న్యూస్ : యూనియన్ బ్యాంక్ ఎదురుగా విద్యుత్ స్తంభాన్ని కలికిరి వైపు వెళుతున్న లారీ అదుపుతప్పి ఎలక్ట్రిక్ పోల్‌ను ఢీకొంది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం దానికి అనుసంధానంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఎవరికి ఎలాంటి ప్రాణాష్టం కలగలేదు. ఈ ప్రమాదానికి రోడ్డు పనులు రెండు సంవత్సరాలుగా జరుగుతున్న కారణంగా రోడ్డు వెడల్పు లేకపోవడంతో, వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో రోడ్డు పనుల కారణంగా రహదారి ఇరుకుగా మారడంతోనే ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో పరిసర ప్రాంతాల్లో కొంతసేపు భయాందోళనలు నెలకొన్నాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు. రోడ్డు పనుల సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## వేములలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ మైనారిటీ నాయకులు నబీరసూల్ ఆకస్మిక మృతి

### – భౌతికకాయానికి ఘన నివాళులు అర్పించిన.మండల కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ,మాజీ పిసిబి సభ్యులు

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల కి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ నబీరసూల్ (57) సోమవారం తెల్లవారుజామున ఆకస్మిక మృతి చెందడం తో కుటుంబం లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణ వార్త తెలుసుకున్న వెంటనే వైఎస్ఆర్‌సీపీ వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పీబీసీ సభ్యులు మరక శివకృష్ణారెడ్డి భౌతికకాయానికి ఘన నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి ఓదార్చారు.నబీరసూల్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నబీరసుల్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఆయన పార్టీ కి మైనారిటీ సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ కష్ట సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి,బస్సు సుబ్బారెడ్డి,పేర్ల రామ సుబ్బారెడ్డి,గంగిరెడ్డి,బ్రహ్మానందరెడ్డి, సాహిల్, మునీర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



## హై రిస్క్ గర్భిణీలను గుర్తించండి మాతృ మరణాలు శిశు మరణాలను అరికట్టండి..

### – డాక్టర్ ఇళయ రాణి



ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (గ్రామీహీూ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఏ. ఇళయ రాణి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గర్భిణీ స్త్రీకి నాణ్యమైన వైద్య సేవలు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు అందించాలని సూచించారు.

ముఖ్యంగా హైరిస్క్ (కష్టతర) గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి, 102, 108 అత్యవసర వాహన సేవల ద్వారా సరైన సమయంలో సరైన చికిత్స అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీకి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడి (ఉాదీనాూ ×ణ) జనరేట్ చేసి, దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

అదేవిధంగా జననీ సురక్ష యోజన (జీూ), జననీ శిశు సురక్ష కార్యక్రమం, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (గ్రామీహీూ), ప్రసవానంతర సంరక్షణ, బాలింత సంరక్షణ, గర్భధారణ కాలంలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, కుటుంబ సంక్షేమ సేవలు (అంతర ఇంజక్షన్, కండోమ్, నోటి మాత్రలు, కాపర్–టీ,ూ్రా×–ఖజణ)పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సేవలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, ఆశా నోడల్ ఆఫీసర్ అరుణ కుమారి, సూపర్వైజర్ కృష్ణ ప్రియా, నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మి కాంతమ్మ, ఫార్మసీ ఆఫీసర్ కేశవయ్య, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గా ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వర్ణలత, నర్సింగ్ ఆఫీసర్ శోభన్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ భారీగా పెరిగిన వెండి బంగారం ధరలు



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: బంగారం వెండి ధరలు గడిచిన పదిరోజుల్లో భారీ హెచ్చు తగ్గులు నమోదు చేశాయి. బంగారం, వెండి ధరల పతనం కంటిన్యూ అవుతుందని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ కొనుగోలు దారులకు మళ్లీ షాకిచ్చాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో సోమవారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.2240 పెరిగి రూ.1,58,840కి చేరింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.2050 పెరిగి రూ.1,45,600 వద్ద కొనసాగుతోంది. 18 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1680 పెరిగి రూ.1,19,130కి చేరింది. వెండి కూడా బంగారంతో పోటీగా పెరిగింది. కిలో వెండి ధరపై రూ.15000 పెరగడంతో ప్రస్తుత ధర రూ.3,00,000లకు చేరింది. పెరిగిన బంగారం, వెండి ధరలకు జీఎస్టీ, తరుగు అదనంగా ఉంటుంది. ప్రాంతాలను బట్టి ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు.

### పెళ్లిళ్ల ముందు పెరుగుతున్న రేట్లు

కొద్దిరోజుల్లో శుక్రమూఢం ముగిసి పెళ్లిళ్లు ప్రారంభం కానున్నాయి. వరుసగా ధరల పెరుగుదల తర్వాత బంగారం, వెండి ధరలు తగ్గుతూ వస్తుండటంతో మరింత తగ్గుతాయని ఎదురుచూస్తున్నవారికి మళ్లీ ఊహించని షాక్ తగులుతోంది. బంగారం జ్యూవెలరీ కొనేటపుడు 22 క్యారెట్లలో వస్తుంది. దానిప్రకారం చూస్తే.. ఫిబ్రవరి 7, 9 తేదీల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.4700 (జీఎస్టీ, తరుగు లేకుండా) పెరిగింది. ఫిబ్రవరి 6న 10 గ్రాముల రేటు రూ.1,40,900 ఉంటే.. నేటికి దాదాపు రూ.5 వేల మేర పెరిగింది. ఇది కొనుగోలుదారులకు లాస్ అనే చెప్పాలి. బంగారం ధర ఇంకా తగ్గుతుందని ఎదురుచూడకుండా ఇప్పుడే కొనుగోలు చేయడం మంచిదని, మార్కెట్లు ఎప్పుడెలా ఉంటాయో అంచనా వేయడం కష్టమని నిపుణులు చెప్తున్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన కూలీలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### – ఆ.వ్య.కా.స రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బొలెరో ప్రమాదంలో మృతి చెందిన కూలీ కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి,ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.సోమవారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని,ప్రమాదానికి గల కారణాలపై గాయపడిన కూలీలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ రామసముద్రం మండలం పాతూరు,పూలకుంట్లపల్లి గ్రామాలకు చెందిన కూలీలు కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం ప్రాంతానికి చింతపండు కోత కూలీపనుల కోసం వెళ్లి తిరుగు ప్రయాణంలో బొలెరో వాహనం బోల్తా పడటంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ే అధికారులు నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు కూలీలు మృతి చెందారని,15 మంది గాయపడ్డారని,ఇన్సూరెన్స్ కూడా వర్తించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మృతి చెందిన కూలీల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని,గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.తక్షణమే చింతపండు కాంట్రాక్టర్ ను అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు,ఇస్మాయిల్,వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



## హుండీ దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు శిక్ష

తొండూరు మేజర్ న్యూస్: తొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లెల గ్రామంలో ఉన్న మీనా మస్జిద్‌లో హుండీ దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు కోర్టు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే, 21 అక్టోబర్ 2025 ఉదయం సుమారు 10 గంటల సమయంలో మస్జిద్‌లో అక్రమంగా ప్రవేశించిన షేక్ జిన్నాభిగారి హిదాయతుల్లా (ఏ 1), షేక్ గైబూసా వలి (ఏ 2)లు ఇనుప రాడ్ సహాయంతో హుండీ తాళం పగులగొట్టి సుమారు రూ.30,000 నగదు దొంగతనం చేసి పరారయ్యారు. మస్జిద్ అధ్యక్షులు దర్గా అహ్మద్ అలీ ఫిర్యాదు మేరకు తొండూరు పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.152/2025, సెక్షన్లు 331(3), 305 దీపీూ కింద కేసు నమోదు చేశారు. పోలీసులు 25 అక్టోబర్ 2025న భద్రంపల్లి క్రాస్, పులివెందుల--ముద్దనూరు ప్రధాన రహదారిపై నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపారు. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, 28 నవంబర్ 2025న చార్జ్ షీట్ దాఖలు చేశారు.

కోర్టు విచారణ అనంతరం పులివెందుల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. గతంలో అనుభవించిన నిర్బంధ కాలాన్ని శిక్ష కాలంలో మినహాయించాలనే ఉత్తర్వులు కూడా జారీ చేశారు.

ఈ కేసు దర్యాప్తులో ఎపిపి జి. మధుసూదనాచారి, పులివెందుల సబ్ డివిజన్ డీఎస్పీ బి. మురళి, పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి. రమణ, తొండూరు ఎస్ఐ ఘన మద్దిలేటి కీలక పాత్ర పోషించగా, వారి పనితీరును కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అభినందించారు. ప్రజల ఆధ్యాత్మిక స్థలాల భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## రెండవ రోజుకు చేరుకున్న భాగవత సప్తాహం




లింగాల మేజర్ న్యూస్:లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు భాగవత సప్తాహం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం రెండవ రోజుకు చేరుకుంది.ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక పూజలు, భాగవత పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ భాగవత సప్తాహం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంప్రదాయ కార్యక్రమమని వారు పేర్కొన్నారు.గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి--పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సప్తాహానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

## అలరించిన బండలాగుడు పోటీలు

### మొదటి బహుమతి కైవసం చేసుకున్న ఓబలం పల్లె వృషభాలు



నందలూరు మేజర్ న్యూస్: మండలంలోని నందలూరు గ్రామపంచాయతీ నీలి పల్లె గ్రామంలో గుర్రప్ప స్వామి తిరుణాలలో భాగంగా సోమవారం దాసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలు అలరించాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. మొత్తం 06 జతలు ఈ పోటీలలో పాల్గొన్నాయి. మొదటి బహుమతి 50వేల రూపాయలను, ఓబులంపల్లి గ్రామానికి చెందిన సానపురెడ్డి సతీష్ కుమార్ రెడ్డి వృషభలు, రెండవ బహుమతి 40 వేల రూపాయలను బాలయ్య గారి పల్లె గ్రామానికి చెందిన లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ఎద్దులు, మూడవ బహుమతి 30 వేల రూపాయలను రంగూరి పల్లె గ్రామానికి చెందిన భక్తిల మహేందర్ ఎద్దులు,నాలుగవ బహుమతి 20వేల రూపాయలను సరస్వతి పేటకు చెందిన రామ్ చరణ్, బొగ్గుల లక్ష్మీదేవి ఎద్దులు, ఐదవ బహుమతి 10 వేల రూపాయలను గిద్దలూరు గ్రామానికి చెందిన సిరిగి రెడ్డి రామ్మోహన్ ఎద్దులు, ఆరవ బహుమతి 5 వేల రూపాయలను సిరిసిల్ల మండలం ఆర్ఎస్ కొండాపురం కు చెందిన యాపామాండ్ల శ్రీ ప్రణయ ఎద్దులు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టిడిపి నాయకులు పల్లె సుబ్రహ్మణ్యం, మోడపోతుల రాము, నీటి సంఘం అధ్యక్షులు భూశెట్టి వెంకటసుబ్బయ్య, నిర్వాహకులు ఉప్పు శెట్టి రెడ్డయ్య, ఉప్పు శెట్టి సుధీర్, దాసరి పాపయ్య, దాసరి కాటయ్య, గంగయ్య, ఉప్పు శెట్టి పవన్, నరసయ్య, నరసింహా, ఉప్పు శెట్టి లడ్డు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు సినీ చరిత్రలో మురళీ మోహన్ అద్భుతమైన నటుడు

- చిత్రనిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రశంసలు
- పద్మశ్రీ అవార్డు రావడంపై నటన కౌశలానికి నిదర్శనం
- జ్ఞాపిక,శాలువాతో ఘనంగా సన్మానం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పద్మశ్రీ అవార్డు గ్రహీత,నటుడు మురళీ మోహన్ ను చిత్ర దర్శకులు మణికంఠ రాజేంద్రతో కలసి విధాత చిత్ర నిర్మాత,డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగింది. హైదరాబాదు నందు మురళీమోహన్ పద్మశ్రీ అవార్డు అందునున్న నేపథ్యంలో వారి స్వగృహానికి వెళ్లి జ్ఞాపిక,పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. చిన్న సినిమా నిర్మాతలకు అండగా ఉండాలని వారిని కోరారు. చిత్ర పరిశ్రమ సీనియర్ నటుడుగా పద్మశ్రీ అవార్డును అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి శుభాకాంక్షలు తెలిపారు. మురళీమోహన్ కు పద్మశ్రీ పురస్కారం లభించిన నేపథ్యంలో డాక్టర్ భాస్కరాచారి ప్రత్యేకంగా అభి నందించారు. అలాగే ఏబీసీ ప్రొడక్షన్స్ నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'విధాత' సినిమా గురించి మురళీమోహన్ కి వివరించారు. ఈ చిత్ర విశేషాలను అడిగి తెలుసుకున్న మురళీ మోహన్,చిత్ర బృందానికి శుభాకాంక్షలతోపాటు మద్దతు తెలియజేశారు.?సినీ రంగంలో తమకు గల అపారమైన అనుభవం, క్రమశిక్షణ గురించి వివరించి,చిన్న సినిమా నిర్మాతలకు పరిశ్రమతోపాటు తాము అండగా ఉంటామని ?మురళి మోహన్ భరోసా ఇచ్చారని విధాత నిర్మాత భాస్కరాచారి తెలిపారు. మురళీమోహన్ వంటి లెజెండరీ నటుడిని కలవడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఆయన ఆశీస్సులు విధాత చిత్రానికి ఉండటం గొప్ప విజయమని డాక్టర్ భాస్కరాచారి పేర్కొన్నారు. వారు సూచించిన పద్ధతులను అనుసరించి చిత్ర నిర్మాణ రంగంలో మరింత ముందుకు వెళ్లడానికి,ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు.

## సచివాలయ ఉద్యోగుల మరణాలపై ప్రభుత్వం స్పందించాలి

### యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి



**కలసపాడు మేజర్ న్యూస్ :** స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డ్ సచివాలయ ఉద్యోగులు కుటుంబ సమగ్ర సర్వే, అక్షరాంధ్ర సర్వే, బూత్ లెవెల్ ఆఫీసర్ విధులు, డిపార్ట్మెంట్ విధులతో పాటు కొన్ని సచివాలయలలో అదనపు ఇంచార్జి విధులతో సతమతం అవుతూ తీవ్ర మానసిక ఒత్తిడి గురి అవుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలల లో దాదాపు 30 మంది సచివాలయ ఉద్యోగులు పని ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, యాక్సిడెంట్ తదితర కారణాలతో మరణించారాని, దీనిపై ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా, బి. కొతకోట మండలం లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం పని ఒత్తిడి తో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. కుటుంబ సమగ్ర సర్వే లో భాగంగా చనిపోయిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కి దాదాపు 888 కుటుంబాల డేటా సర్వే చేయమని కేటాయించడం దారుణం అని, దాని తో పాటు బిల్వో విధులు, డిజిటల్ అసిస్టెంట్ గా అదనపు విధులతో మానసిక క్షోభ తో ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబం నకు తీవ్ర అన్యాయం జరిగినది.సుబ్రహ్మణ్యం ఆత్మ హత్య పై పూర్తి స్థాయి విచారణ పరదర్శకంగా జరిపి, వారి కుటుంబం ప్రభుత్వం ఆదుకోవాలని మా అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము.ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయి సచివాలయ ఉద్యోగుల పై వివిధ రకాల పనులను ఒకేసారి చేయమని ఒత్తిడి చేయడం సరికాదని, అప్పగించే పనుల పై సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, సర్వే లకు సరైన సమయం ఇచ్చి అనుకూల పని వాతావరణం ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరుకుంటున్నామని వారు తెలిపారు.

## నల్లలేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఈనెల 12న దేశవ్యాప్తిసమ్మె జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశంలో జాతీయ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కమ్యూనిస్టులు అయినటువంటి సిపిఎం పార్టీ 2005 లో యూపీఏ గవర్నమెంట్ కు మద్దతు ఇచ్చి పేదల పక్షాన నిలబడి ఉపాధి హామీ చట్టాన్ని 2006లో అమలు జరిగిందని పేర్కొన్నారు. ఆ రోజు నుంచి ఈరోజుటి వరకు పేదలకు ఉపాధి హామీ ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలిచి ఉన్నదని వారన్నారు 10% రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 90% ఇస్తున్నటువంటి ఈ ఉపాధి హామీని ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా 60% కేంద్ర ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని పార్లమెంటులో బిల్లు చేయడం సిగ్గుచేటని వారు అన్నారు అదేవిధంగా ఉపాధి పనికి పోతే ప్రతి కూలీ ఉదయము మధ్యాహ్నము ఫేస్ వ్యాపులు చేస్తేనే డబ్బులు పడుతుందని లేని పక్షం అయితే ఏ ఒక్క కూలికి కూలీ డబ్బులు రాదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కూలీలు ఏమన్నా ఉద్యోగస్తులా? అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి ఈ చట్టాన్ని ఎత్తివేస్తే ఈ ఉపాధి లో పని చేస్తున్నటువంటి ఏపీవోలు ఏపీడీలు ఈసీ లో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుందని వారు అన్నారు ఇలాంటి దుర్మార్గమైన బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టే దానికి పెద్ద ఎత్తున ఉద్యోగస్తులు కార్మికులు ఉపాధి మేటీలు కూలీలు పెద్ద ఎత్తున 12వ తేదీ జరగబోయే ఈ సమ్మెలో పాల్గొని ఈ ఉపాధి హామీ చట్టాన్ని భద్ర పరుచుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యనమల రజినీ,రంగయ్య నారాయణస్వామి భరత్ ,రవి, వెంకటేశ్వర్లు తిరుమలయ్య తిరుపేలయ్య గురు పవన్ రామకృష్ణ సిద్దయ్య కవిత రమాదేవి మద్దిలేటి రామ్మోహన్ ఉపాధి మేటీలు మస్తాన్ గౌసియాబేగంరామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జననేత బీటెక్ రవి జన్మదిన వేడుకలకు పులివెందుల సిద్ధం

### – పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: నిత్యం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన ప్రియతమ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు నియోజకవర్గవ్యాప్తంగా భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మన నాయకుడు బీటెక్ రవి ఆదేశాల మేరకు ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా, నిరుపేదలకుఉపయోగపడేలా ఈ ఏడాది పుట్టినరోజు వేడుకలను ఒక సేవా యజ్ఞంలా ప్లాన్ చేశామని పేర్కొన్నారు. ఇందులోభాగంగా అత్యవసర సమయాల్లో రోగులకు ప్రాణదానం చేసే ఉద్దేశంతో యువత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని, అలాగే అన్నదాన వితరణ జరుగుతుందని వెల్లడించారు. మన గడ్డపై తెలుగు సంస్కృతిని, పౌరుషాన్ని చాటిచెప్పే విధంగా దొండ్లవాగు గ్రామంలో నిర్వహించే బండలాగుడు పోటీలు ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వివరించారు. వీటితో పాటు సేవా దృక్పథంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లోని రోగులకు పండ్ల పంపిణీ మరియు వృద్ధులకు అవసరమైన నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. బీటెక్ రవి మన నియోజకవర్గ యువతకు ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత అని, ఆయన పుట్టినరోజు నాడు ప్రతి కార్యకర్త ఏదో ఒక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఆయనకు మనమందరం అండగా నిలవాలని వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సేవా వేడుకలను జయప్రదం చేయడానికి అభిమానులు, పార్టీ శ్రేణులు మరియు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

## ఏపీ ఎన్జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వై. ప్రసాద్ యాదవ్



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : ఆదివారం నిర్వహించిన ఏపీ ఎన్జిజివో విజయవాడ ఎన్ జి వో భవన్ నందు రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ కార్యవర్గం లో ఉమ్మడి కడప జిల్లా నుండి నాల్గోసారి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ ను ఎన్నుకున్నారు గతం లో లక్కిరెడ్డిపల్లి ఎన్ జి వో అధ్యక్షులుగా 25 సంవత్సరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 9 సంవత్సరాలు ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేసారు. ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తిరిగి నన్ను నల్గొవ సారి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ కి, ప్రధాన కార్యదర్శి డివి రమణకి, ఉమ్మడి కడపజిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేశారు, కడప, అన్నమయ్య జిల్లాల నుండి నన్ను రాష్ట్ర కార్యవర్గం అవకాశం కు ప్రపోజ్ చేసిన కడప అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు యం వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు నిత్య పూజయ్య, వాసన్, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులుకు, ఉద్యగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.రాష్ట్ర, అధ్యక్షులు,విద్యా సాగర్ ప్రధాన కార్యదర్శుల రమణ ఇప్పటికే ప్రభుత్వం నుండి 15 వేల కోట్లు, డి ఏ బకాయిలు ఇపించారాని తెలియ జేస్తూ ఇంకా ఉద్యోగుల కు రావాల్సిన డిమాండ్స్ సాధనలో, సమస్యలు పరిస్కారం లో నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా గజమాలతో సన్మానించారు.

## కర్నూల్ రేంజ్ పరిధిలో సిఐలు బదిలీలు

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూల్ రేంజ్ పరిధిలో పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్లకు స్థానాచలం కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ సోమవారం ఉత్తరాలు జారీ చేశారు. అన్నమయ్య జిల్లాలో వి ఆర్ లో ఉన్న ప్రభాకర్ రెడ్డిని నంద్యాల సైబర్ క్రైమ్ సెల్ కు, రియాజ్ అహ్మదును ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ నుండి నంద్యాల ఫ్యాక్షన్ జోన్ కు,గోవర్ధన్ రెడ్డిని కడప విఆర్ నుండి ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ కు, కోటం దస్తగిరిని కడప విఆర్ నుండి అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ కు, ప్రసాద్ బాబును మన్నూరు పోలీస్ స్టేషన్ నుండి అన్నమయ్య జిల్లా రెడ్ శాండిల్ టాస్కోర్స్ కు, లింగప్పను బద్వేల్ పోలీస్ స్టేషన్ నుండి మన్నూరు పోలీస్ స్టేషన్ కు, రామకృష్ణను సత్యసాయి జిల్లా వి ఆర్ లో నుండి బద్వేల్ పోలీస్ స్టేషన్ కు, మదనపల్లి వన్ టౌన్ నుండి మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు, రాజారెడ్డిని మదనపల్లి టూ టౌన్ నుండి మదనపల్లె వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ స్థాన చలనం కల్పించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టాలని డి ఐ జి ఆదేశాలు జారీ చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టం : ఎంపి



నందలూరు మేజర్ న్యూస్: నేడు పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ (జీజీవీ) అమలుపై స్పష్టత కోరిన వైయస్సార్ సీపీ ఎంపీ మేడా రఘునాథ రెడ్డి. ఇంటి నీటి కనెక్షన్ల పురోగతి జల్ జీవన్ మిషన్ ప్రారంభమైన ఆగస్టు 2019 నాటికి కేవలం 30,74,310 గ్రామీణ ఇళ్లకు (32.18%) మాత్రమే నల్లా నీటి కనెక్షన్లు ఉన్నాయి. మిషన్ అమలులోకి వచ్చిన తర్వాత అదనంగా 40,78,016 ఇళ్లకు నల్లా నీటి కనెక్షన్లు అందించబడ్డాయి.

06.02.2026 నాటికి రాష్ట్రంలోని 95,53,169 గ్రామీణ ఇళ్లలో 71,52,326 ఇళ్లకు (74.87%) నల్లా నీటి కనెక్షన్లు పూర్తయ్యాయి. బాధ్యత రాష్ట్రాలదే -- కేంద్రం సహకారంతాగునీరు రాష్ట్ర పరిధిలోని అంశం కావడంతో ప్రణాళిక, అమలు, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానివే. అయితే కేంద్ర ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహాయం అందిస్తూ మద్దతుగా నిలుస్తోంది. నిధుల కేటాయింపు -- వినియోగం జల్ జీవన్ మిషన్ కింద 2019-20 నుండి 2025-26 వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ.16,855.66 కోట్లు కేంద్ర వాటాగా కేటాయింపు జరిగింది. ఇందులోరూ.2,324.89 కోట్లు నిధులు ఉపసంహరించుకోగా రూ.2,316.42 కోట్లు వ్యయం చేయబడింది. నీటి నాణ్యత -- ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ప్రాధాన్యం ఫ్లోరైడ్ వంటి రసాయన కాలుష్యంతో ప్రభావిత ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది. సురక్షిత ప్రత్యామ్నాయ నీటి వనరులతో పైప్ నీటి సరఫరా పథకాలు అమలు చేయాలని రాష్ట్రాలకు సూచనలు.

తాత్కాలికంగా సముదాయ నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యక్తికి రోజుకు 8--10 లీటర్ల శుద్ధి నీరు అందించేలా చర్యలు.

సాంకేతిక మార్గదర్శకాలుకేంద్ర ప్రభుత్వంత్రాగు నీరు శుద్ధి చేసే టెక్నాలజీ" హ్యాండ్‌బుక్ (మార్చి 2023) " మంచి నీటి సాంద్రత మినితోరింగ్ హ్యాండ్ బుక్" (డిసెంబర్ 2024) విడుదల చేసింది. ఇవి ఫీల్డ్ స్థాయి అధికారులకు ప్రాయోగిక మార్గనిర్దేశం చేస్తాయని తెలిపింది. జల్ జీవన్ మిషన్ పొడిగింపు సాధించిన పురోగతిని దృష్టిలో ఉంచుకొని జల్ జీవన్ మిషన్‌ను డిసెంబర్ 2028 వరకు పొడిగించారు. 2025-26 బడ్జెట్‌లో మొత్తం వ్యయాన్ని పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. మొత్తంగా, ఆంధ్రప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ కింద నల్లా నీటి కనెక్షన్లలో గణనీయమైన పురోగతి సాధించామని, నీటి నాణ్యత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో జల్ శక్తి శాఖ సహాయ మంత్రి వి. సోమన్న లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

## చదువు ముఖ్యం.. శిక్ష కాకూడదు

### వైవీయూ విసి రాజశేఖర్ - ఘనంగా ఐడిపిఎస్ వార్షికోత్సవం..





కడప మేజర్ న్యూస్: విద్యార్థులకు చదువు ముఖ్యమని.. అది శిక్ష కాకూడదని వైవీయూ విసి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. సోమవారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 40 వ వార్షికోత్సవ వేడుకలు స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు క్రమశిక్షణతో మెలిగితే వారి పిల్లలు క్రమశిక్షణతో ఉంటారని పేర్కొన్నారు. మనము క్రమశిక్షణ నేర్పకుండా ఉపాధ్యాయులను నిందించడం సరికాదని తెలిపారు. డబల్ మీనింగ్ సినిమాల వల్ల విద్యార్థులు అలానే తయారవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ఏ రంగం ముఖ్యమైతే ఆ రంగంలో ప్రోత్సహించాలని, ఇతరులతో పోలుస్తూ డాక్టర్, ఇంజినీర్, సాఫ్ట్వేర్ కావాలనుకోవడం సబబు కాదని పేర్కొన్నారు. విద్యలో మార్కులు ఒక భాగమని, జీవితమే మార్కులు కాకూడదని తెలిపారు. సృజనాత్మకత ముఖ్యమని చెప్పారు. అర్థం చేసుకుంటూ చదవాలని సూచించారు. విద్యలో అన్ని సబ్జెక్టులు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో ఒక నైపుణ్యం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు సెల్ ఫోన్ లోకి పరిమితం కాకుండా పిల్లలతో, కుటుంబ సభ్యులతో గడపాలని చెప్పారు. భారతీయ విజ్ఞాన్ పీఠ్ హైదరాబాదు చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులతో స్నేహభావంగా మెలగాలని పేర్కొన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లో, త్రీడీ మీన్స్ ఉన్నాయని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ ఎం. వివేకానంద రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పిల్లలు తప్పు చేసిన తల్లిదండ్రులు వెనుకేసుకుని రావడం సరికాదని పేర్కొన్నారు. పి టి ఏ సత్య సౌమ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల సలహాలను ఉపాధ్యాయుల ఎప్పటికప్పుడు స్వీకరిస్తూ ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రుల తరపున ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తామని చెప్పారు. కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రిన్సిపల్ హరికృష్ణ స్కూలు సాధించిన విజయాలను తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.